నేటి దినపత్రిక
సూర్య
మంగళవారం
7 నవంబర్
2023
పేజీలు 12
గుంటూరు
పల్నాడు



▸ షన్ముఖ వ్యూహంతో..

# అధికార వైసీపీకి చెక్..!!

- టీడీపీ, జనసేన విస్తృత ప్రచారంతో
- ఉమ్మడి కార్యాచరణతో వైసీపీకి చుక్కలేనా..?
- రాజకీయ చదరంగంలో రాజు.. మంత్రి పాత్రలు మావే
- బీజేపీతో పొత్తు ఉన్నా లేకపోయినా విజయం టీడీపీ, జనసేనదే
- బీజేపీ చదరంగంలో పావులుగా మారమంటోన్న టీడీపీ, జనసేనలు
- భవిష్యత్తు రాజకీయాలు టీడీపీ, జనసేనదే అన్న విధంగా వ్యూహం

**రాష్ట్రంలో అంతుచిక్కని రాజకీయ చందరంగం నడుస్తోంది. ఒక వైపు ప్రత్యర్థులు బలపడకుండా చేయాలని వైసిపి భావిస్తోన్న నేపథ్యంలో టీడీపీ, జనసేన పార్టీలు ఖన్ముఖ వ్యూహంతో వైసీపీకి చెక్ పెట్టాని చూస్తున్నాయి.ఈ రెండు ఆడుతోన్న రాజకీయ చదరంగంలో భవిష్యత్తు రాజకీయం టీడీపీ, జనసేన పార్టీలదే పైచేయి అన్నట్లుగా వ్యవహారిస్తున్నాయి. దీని కోసం ప్రత్యేక కార్యాచరణను సిద్ధం చేసుకుంటున్నట్లు సమాచారం అందుతోంది. ఇప్పటికే క్షేత్ర స్థాయిలో టీడీపీ, జనసేన శ్రేణులు రంగంలోకి దిగినట్లు తెలుస్తోంది.ముఖ్యంగా వైసిపి అంటేనే విరక్తిగా ఉన్న నేతలను తమవైపుకు తిప్పుకోవాలని భావిస్తున్నారు. ఇదిలావుండగా, ఆంధ్రలో బీజేపీ తన ఉనికి నిలబెట్టుకునే ప్రక్రియలో అన్నీ పార్టీల అధినేతలకు తాయాలాలు ఆఫర్ చేస్తుంది. ఈ నేపథ్యంలో రానున్న సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్రంలో బీజేపికి స్థానం లభించాలంటే ఏదో ఒక పార్టీని ప్రజల్లో లేకుండా చేయాన్న భావనతో సూపర్ స్కెచ్ వేసినట్లు తెలుస్తోంది. అయితే బీజేపీ చేపట్టిన ఆపరేషన్‌ను ముందుగానే పసిగట్టిన టీడీపీ అందుకు అనుగుణంగా వ్యూహం మార్చినట్లు మార్చినట్లు తెలుస్తోంది. 2024 సార్వత్రిక ఎన్నికల్లో తమదే విజయం అన్నట్టుగా ఉండాలని దీనికి షన్ముఖ వ్యూహాన్ని అమలు చేసి విజయం సాధించాలన్న భావనతో టీడీపీ, జనసేన ఉన్నాయి.**

నేటి దిన పత్రిక సూర్య బ్యూరో, పల్నాడు జిల్లా

మారుతోన్న రాజకీయాలకు అనుగుణంగా పార్టీలు తమ వ్యూహ, ప్రతివ్యూహాలను కూడా మార్చుకుంటున్నాయి. మిత్రులుగానే ఉంటూ ప్రియమైన శత్రువులుగా రూపాంతరం చెందుతున్నారు. ప్రత్యర్థి పార్టీ అవసరాలను తమకు అనుకూలంగా మార్చుకుంటూ ఎన్నికల యుద్ధంలో తమకు గుర్తింపు తెచ్చుకునే విధంగా వ్యూహం పన్నుతున్నాయి. ఈ నేపథ్యంలో బిజెపి పేరు ప్రముఖంగా విన్పిస్తున్నా టిడిపి మాత్రం బిజెపి వలలో పడకుండా జాగ్రత్త పడుతోంది. ఈ క్రమంలో తన సహచర మిత్రుడు పవన్ కళ్యాన్‌కు రాజకీయంగా విస్తృత ప్రచారం లభించే విధంగా రాజకీయ చదరంగాన్ని సిద్ధం చేసిన బిజేపికి టిడిపి,జనసేన అధినేతలు జలక్ ఇచ్చేటట్లుగా ఉన్నట్లు వారి వ్యవహార శైలిని బట్టి అర్ధమవుతోంది. ఈ చదరంగంలో టిడిపిని పక్కకు నెట్టాలన్న వ్యూహం వ్యూహం వేసిన బిజేపికి టిడిపి అర్ధం కాకుండా దెబ్బకొట్టింది. చంద్రబామజబు అరెస్టు నేపథ్యంలో టిడిపిని బలహీనంగా చేసి తమ హవాను కొనసాగించాలని భావించిన బిజేపికి నిరాశే మిగిలింది. ఈ తరుణంలో జనసేన అధినేత పవన్ కళ్యాన్ జైలులో చంద్రబాబు కలవడమేకాకుండా, చంద్రబాబు విడుదల తర్వాత కూడా పవన్ కళ్యాన్ బాబును కలిశారు. అంటే ఇక్కడ బిజేపి అవసరం లేదన్న సంకేతాన్ని కూడా పంపినట్లుగా రాజకీయ వర్గాలలో చర్చ జరుగతోంది. కాగా, ఇప్పటికే జనసేనాని అనేక మార్లు బీజేపి పెద్దలను కలిశారు. ఈ తరుణంలో ఒక నిర్ధిష్టమైన రూట్ మ్యాప్‌ను పవన్ కళ్యాన్‌కు ఇచ్చినట్లుగా చెపుతున్నారు. టిడిపికి ప్రియమైన శత్రువుగా ఉంటూనే వారిని ప్రచారంగంలో లేకుండా చేయడానికి రాజకీయ చదరంగం మొదలు జరుగుతోంది. పెట్టినట్లుగా చెపుతున్నారు. రానున్న ఎన్నికల్లో టిడిపితో కలిసి వెళ్ళాలా..వద్దా అనే అంశంపై మాట్లాడకుండా నాన్చుతూ వ్యూహాత్మకంగా వెనుకబడే విధంగా చేస్తున్నారన్న భావన సర్వత్రా వ్యక్తమవుతోంది.

జనసేన అధినేత పవన్ వ్యాఖ్యలతో మొదలైన చిచ్చు:

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన వాలంటీర్ల వ్యవస్థపై

మిగతా 3వ పేజీలో

# మహిళల కల సాకారం ..!

## ఎన్నికల వేళ ముఖ్యమంత్రి జగన్ మరో కీలక నిర్ణయం




**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

నవరత్నాలు - పేదలందరికీ ఇళ్లు పథకంలో భాగంగా రెండో విడత ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసి వచ్చే సంక్రాంతి పండుగ కానుకగా ఇవ్వాలని నిర్ణయించారు. జిల్లాల వారీగా లెక్కలు వేసి లక్ష్యాలను నిర్దేశించారు. జనవరి నుంచి సామాజిక పెన్షన్ రూ 3 వేలకు పెంపుతో పాటుగా పథకాల నిధుల విడుదలకు జనవరి.. ఫిబ్రవరి మాసాల్లో అమలు చేసే విధంగా కార్యాచరణ సిద్ధం చేస్తున్నారు. సంక్రాంతి లక్ష్యంగా ముఖ్యమంత్రి జగన్ నవరత్నాల అమల్లో వేగంగా అడుగులు వేస్తున్నారు. ప్రతి పేదింటి మహిళలకు సొంతింటి కలను నెరవేర్చాలన్న సంకల్పంతో ఉన్న ముఖ్యమంత్రి వచ్చే సంక్రాంతి నాటికి రాష్ట్రంలో మరో ఐదు లక్షల పేదల ఇళ్ల నిర్మాణాలు పూర్తిచేయాలని నిర్దేశించారు. రాష్ట్ర వ్యాప్తంగా 30.75 లక్షల ఇళ్ల పట్టాలను పంపిణీ చేశారు. పంపిణీ చేసిన స్థలాల్లో పక్కా ఇళ్ల నిర్మాణాలకు ప్రభుత్వం పేదలకు కొండంత అండగా నిలిచి, ఇళ్ల నిర్మాణాలు చేపడుతోంది. దీంతో ఏన్నో ఏళ్లగా సొంతింటి కల నేర వేర్చుకోలేని వారంతా ఇప్పుడు తమ ఇంటి కలను సాకారం చేసుకుంటున్నారు. రెండో విడత నిర్మాణాలపై ప్రభుత్వం పంపిణీ చేసి 30.75 లక్షల ఇంటి స్థలాలకు గాను 22 లక్షల ఇళ్ల నిర్మాణానికి అనుమతులు కూడా ఇచ్చారు. ఇందులో మొదటి దశ కింద ఐదు లక్షల ఇళ్ల నిర్మాణాలను పూర్తిచేయగా, రెండో విడతగా సంక్రాంతి పండుగ నాటికి మరో ఐదు లక్షల ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. సంక్రాంతి నాటికి ఐదు లక్షల ఇళ్ల నిర్మాణాల్లో భాగంగా ఇప్పటికే 98,308 ఇళ్ల నిర్మాణం పూర్తయినట్లు గృహ నిర్మాణశాఖ అధికారులు చెబుతున్నారు. మిగిలిన 4 లక్షలకు పైగా ఇళ్లను నిర్దేశించుకున్న లక్ష్యంలోగా పూర్తిచేసి పేదలకు అందించేందుకు గృహ నిర్మాణ శాఖ శరవేగంగా అడుగులు వేస్తోంది. ప్రస్తుతం నిర్మాణాలు జరుగుతున్న ఇళ్ల నిర్మాణాల్లో 12,479 ఇళ్లు పూర్తి దశలో ఉండగా, లక్ష ఇళ్ల వరకు రూప్ లెవల్లో ఉన్నాయి.

**ఎన్నికల వేళ కీలకంగా..**

మరో మూడు లక్షల ఇళ్లు పునాది దశల్లో ఉండటంతో ఆ ఇళ్లను శర వేగంగా పూర్తి చేసేందుకు గృహ నిర్మాణశాఖ అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఒక్కో ఇంటి నిర్మాణం నిమిత్తం యూనిట్‌కు రూ.1.80 లక్షల బిల్లు మంజూరు చేయడంతో పాటు, స్వయం సహాయక బృందాల ద్వారా లబ్ధిదారులైన మహిళలకు పావలా వడ్డీకి రూ.35 వేలు రుణసాయం చేస్తోంది. ఇళ్ల నిర్మాణాలకు ఉచితంగా ఇసుకను పంపిణీ చేయడం ద్వారా రూ.15 వేలు.. స్టీల్, సిమెంట్, ఇలా 12 రకాల నిర్మాణ సామగ్రిని సబ్సిడీపై సరఫరా చేయడం ద్వారా రూ.40 వేలు చొప్పున మొత్తంగా రూ.2.70 లక్షల చొప్పున అదనంగా లబ్ధిచేకూరుస్తోంది. సంక్రాంతి పండుగ రోజున సొంతింటిలోకి వెళుతున్నామనే ఆనందం వారిలో కనిపిస్తోంది.



## ఎమ్మెస్ రాజు కు మద్దతుగా దాసరి



వినుకొండ, మేజర్‌న్యూస్: తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎమ్మెస్ రాజు అనంతపురం నుంచి మంగళగిరి దాకా సైకిల్ యాత్ర చేసిన సందర్భంగా అభినందన సభ ఏర్పాటు చేయడం జరిగింది. కార్యక్రమంలో దాసరి కోటేశ్వరరావు, పాలెపోగు బాలగురవయ్య, కట్టెపూడి బర్న, ఇసుబర్ల ప్రభు, మీసాల ఆదం ,కోటేశ్వరరావు, సికా కోటేశ్వరరావు, జింజు యోహాను, రాగిపాటిదాయుడు, ధూపాటి బాబు, మన్నం బుద్దయ్య, పోలేపల్లి ఆరోగ్యం, చింతపల్లి బాబు, వెంకటయ్య, మాసిపోగు మరేబాబు, మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

## చెక్క వాగు పరిశీలన



వినుకొండ, మేజర్‌న్యూస్: మండల పరిధి లోని చెక్క వాగు వద్ద గల రాజీవ్ రజక కాలనీ ప్రజలతో నీటిపారుదల అసిస్టెంట్ ఇంజనీర్ అయినా గుంటకల మురళీమోహన్ పరిశీలించకమైనది. గత కొన్ని సంవత్సరాలుగా వర్షాలు ఎక్కువగా కురిసినప్పుడు చెక్క వాగు ఉదృతిగా ప్రవహించినప్పుడు ప్రజల పడుతున్న ఇబ్బందులను మురళీమోహన్ ఏ ఇ కి తెలియపర చడమైనది. వారు వాగును పరిశీలించి తగిన నివేదికలు తయారుచేసి పై అధికారులకు తెలియజేస్తానని తెలిపారు . కార్యక్రమంలో పమిడిమర్రి శ్రీనివాసరావు ప్రెసిడెంట్ పాలదుగురాజు సెక్రటరీ స్వర్ణ మల్లీ కోశాధికారి చనిగళ్ళ శ్రీనివాసరావు గుంటూరు యోగ య్య మణికంఠ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## మీడియాపై దాడులను ఖండించిన సిపిఎం




పిడుగురాళ్ల రూరల్, మేజర్‌న్యూస్: పట్టణంలోని మార్కెట్ యార్డ్ వద్ద న్యూస్ క్లిక్ చానెల్స్ మరియు సంయుక్త కిసాన్ మోర్చా పై పెట్టిన కేసులు ఎత్తివేయాలని కోరుతూ రైతు సంఘం,కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఎఫ్ఐఆర్ కాపీలను దగ్ధం చేయడం జరిగింది. సిఐటియు మండల కార్యదర్శి తెలకపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రజా సమస్యలను వెలికి తీసే మీడియాపై నరేంద్ర మోడీ ప్రభుత్వం కేసులు బనాయించడం అన్యాయమని,పత్రికా స్వేచ్ఛను హరించటమే నని విమర్శించారు.రైతు నల్ల చట్టాలకు వ్యతిరేకంగా 13 నెలల పాటు పోరాడి రద్దు చేయించుకున్న చరిత్ర కార్మిక,రైతు సంఘాలకు ఉందని దీనిని సహించలేక ఆ సంఘాలపై కేసు నమోదు చేస్తుందని ఆయన విమర్శించారు. మణిపూర్,కాశ్మీర్,రైతు సమస్యలను వెలికి తీసిన ప్రచారం చేసిందని అక్కసుతోటి ఈ మీడియాపై ఉక్కు పాదం మోపుతుందని దీనిలో భాగంగానే న్యూస్ లుక్ చానెల్స్, ఆఫీసులపై ఎన్ఐఏ దాడులు చేసి అక్రమ కేసులు బనాయించిందని, వెంట నే ఆ కేసులు ఎత్తివే యాలని ఎన్ఐఏ సంస్థను రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్ర మంలో సిఐటియు నాయకులు వెంకటకృష్ణ, మూర్తి, సంక్రాంతి వెంకటేశ్వర్లు,సంపత్ నరసింహారావు, కొక్కిరే లక్ష్మణమూర్తి, కొక్కెర దేవిడ్,రాజా,శేషారావు పాల్గొన్నారు.

# సూపర్ సిక్స్ పథకాలపై ప్రచారం చేయండి

### కార్యకర్తలకు "కన్నా" పిలుపు



సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్: రాజుపాలెం మండలం, రాజుపాలెం గ్రామంలోని " పొత్తూరి నరసాదాసు తిరుపతమ్మ గార్ల మినీ కళ్యాణ మండపం" లో మండల తెలుగు దేశం పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ముఖ్యఅతిథిగా మాజీ మంత్రివర్యులు, తెలుగుదేశం పార్టీ సత్తెనపల్లి నియోజకవర్గ ఇన్చార్జి కన్నా లక్ష్మీనారాయణ హాజరై ప్రసంగించారు. "కన్నా" మాట్లాడుతూ"బాబు షూరిటీ – భవిష్యత్తుకు గ్యారెంటీ" లోని టిడిపి సూపర్ సిక్స్ పథకాలు మహాశక్తి, అన్నదాత, పూర్ టు రిచ్, యువగళం, ఇంటింటికి నీరు, బీసీలకు రక్షణ చట్టం వంటి పథకాల వల్ల బాబు తోనే మన "భవిష్యత్తుకు గ్యారెంటీ" అని గ్రామాల్లోని ప్రజలకు వివరించే విధంగా కార్యకర్తలందరూ పనిచేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పల్లపాటి పెద్దిరాజు, జిల్లా అధికార ప్రతినిధి పూజల చిన వెంకట కోటయ్య, డాక్టర్ పవన్ కుమార్, నర్రా బాబురావు, అంకాళ్ల ప్రభుదాసు, అంచుల నరసింహారావు, తోట నరసయ్య, రాఘవ యాదవ్, లంకా వీరయ్య, గుత్తా వెంకట రావు, కె.రంగారావు, సకినాల వలరాజు, దుదుకు మల్లికార్జున రావు, పగడాల శ్రీనివాసరావు, చొక్కా శ్రీనివాసరావు, చొక్కా గాలయ్య, క్లస్టర్ ఇన్చార్జులు, బూత్, యూనిట్ ఇన్చార్జిలు, గ్రామ పార్టీ అధ్యక్షులు, మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం రాజుపాలెం మండలంలోని అంచులవారి పాలెం గ్రామంలో జరిగిన "బాబు షూరిటీ – భవిష్యత్తుకి గ్యారెంటీ", "సూపర్ సిక్స్ పథకాలపై చర్చావేదిక" కార్యక్రమంలో మాజీ మంత్రివర్యులు సత్తెనపల్లి తెలుగు దేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి కన్నా లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి "మినీ మేనిఫెస్టో లోని" "సూపర్ సిక్స్" పథకాల గురించి ప్రజలకు వివరించి వాటికి సంబంధించిన ప్రమాణ పత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాజుపాలెం మండల అధ్యక్షులు పల్లపాటి పెద్దిరాజు గారు అంచుల వారిపాలెం గ్రామ, నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# రజక ఆత్మగౌరవ మహాసభ ను జయప్రదం చేయండి



వినుకొండ, మేజర్‌న్యూస్: పట్టణ సమీపం లోని రజక కాలనీ లో చలో గుంటూరులో భాగంగా, ఈనెల 26న జరుగు రజక ఆత్మగౌరవ మహాసభ గోడపత్రికలను ఆవిష్కరించారు అనంతరం సంఘ నాయకులు మహాసభ యొక్క ఉద్దేశం మాట్లాడుతూ గుంటూరులోని నాగార్జున యూనివర్సిటీ ఎదురుగా ఉన్న వీరనారి శ్రీ చిట్యాల ఐల మ్మ ప్రాంగణం మైదానంలో లక్ష మంది రజకులతో మహా యజ్ఞం మహాసభ పాతపాటి అంజిబాబు నాయకత్వంలో ఏర్పాటు చేయడమైనది . మహాసభకు రజకులు భారీగా తరలి రావాలని కోరారు మరియు సప్త సభలలో అసెంబ్లీ శాసనమండలి లోకసభ మరియు రాజ్యసభ రజకులకు ప్రాధాన్యత కల్పించాలి రజకులను ఎస్సీ జాబితాలో చేర్చే విధంగా అసెంబ్లీలో తీర్మానం చేసి లోక్ సభకు పంపాలి రజక మహిళలకు రక్షణ చట్టం కల్పించాలి 50 సంవత్సరాలు నిండిన వృత్తిదారులకు పెన్షన్ ఇవ్వాలి వృత్తిదారులకు చెరువులపై ధోబి ఘాట్ కోసం కేటాయించిన భూమిపై పూర్తి యాజమాన్య హక్కు కల్పించాలని ఈ సందర్భంగా కోరారు అలానే వినుకొండ నియోజకవర్గం లోని రజకులు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. కార్యక్రమానికి పమిడిమర్రి శ్రీనివాస రావు( ప్రెసిడెంట్) పాలదుగు రాజు( సెక్రటరీ) స్వర్ణ మల్లీ (కోశాధికారి) పాలదుగు గోవింద ఎట్టిబండ ఎలమంద పాలదుగు శ్రీను సనిగండ్ల శ్రీను గుంటకల యోగయ్య బల్లగిరి వెంకటేశ్వర్లు గుంటకల మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి చిత్రపటానికి జర్నలిస్టుల పాలాభిషేకం




దాచేపల్లి, మేజర్‌న్యూస్: దాచేపల్లి మండలం లో పనిచేస్తున్న అక్రిడేషన్ కలిగిన జర్నలిస్టులకు ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి మొన్న జరిగిన క్యాబినెట్ మీటింగ్ లో అర్హత కలిగిన జర్నలిస్టులకు మూడు సెంట్లు ఇళ్ల స్థలాలు కేటాయిస్తూ తీర్మానం చేయుటం పట్ల దాచేపల్లి ప్రెస్ క్లబ్ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు వీరి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గురజాల శాసనసభ్యులు కాసు మహేష్ రెడ్డి పాల్గొని క్షీరాభిషేకం చేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ సమాజంలో ఫోర్త్ పిల్లర్ గా ఉన్న జర్నలిస్టులకు ఎప్పటి నుంచి సొంత ఇంటి కలను సాకారం చేయాలని ఉద్దేశం తో ముఖ్యమంత్రి మూడు సెంట్లు స్థలాన్ని కేటాయించడం ఎన్నికల ముందు ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నారని హర్షం వ్యక్తం చేశారు. ఈ ప్రక్రియ రెండు వారాల్లోనే పూర్తి చేస్తామని ఆయన తెలి పారు. ఈ కార్యక్రమంలో దాచేపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు సభ్యులు జర్నలిస్టులు పాల్గొన్నారు.

# మనసున్న మనిషి మన కొమ్మాలపాటి: ఆర్తి మల్ల రమేష్




పెదకూరపాడు, మేజర్‌న్యూస్: నియోజకవర్గ అభివృద్దే ధ్యేయంగా అహోరాత్రం శ్రమించి రూ రెండు వేల కోట్ల పైచిలుకు నిధులు సాధించుకొచ్చి నాలుగు దశాబ్దాలుగా అభివృద్ధి సంక్షేమంలో కుంటుబడిన పెదకూరపాడు నియోజ కవర్గం యొక్క దశ దిశ మార్చిన ఘనత కొమ్మలపాటి శ్రీధర్ కే దక్కుతుందని జిల్లా తెదేపా కార్యదర్శి అర్తిమల్ల రమేష్ అన్నారు.. సోమవారం పెద్దకూరపాడు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ కొమ్మాల పాటి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. పార్టీ శ్రేణులు ఏర్పాటు చేసిన భారీ కేకును కట్ చేశారు. పేద బడుగు బలహీన వర్గాల అభివృద్దిని కాంక్షిస్తూ ప్రజల మన సులలో చిరస్థాయిగా నిలిచిన వ్యక్తి ప్రియతమ నేత కొమ్మా లపాటి శ్రీధర్ అని నేతల కీర్తించారు. నియోజక వర్గ భవి ష్యత్తు కొరకు నిత్యం తపించే శ్రీధర్ను ఆశీర్వదించి 2024 సార్వత్రిక ఎన్నికల్లో గెలిపించాలంటూ నినదిం చారు... శ్రీధర్ కు ఆయురారోగ్యాలు ప్రసాదించాలంటూ సర్వమత ప్రార్ధనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నేతలు బెల్లం కొండ రాంగోపాల్రావు, వడ్లమూడి అప్పారావు, మిలటరీ మౌలాలి, మక్కెనసాగర్, మద్దిరాల గంగాధర్, వెల్లలచెరువు సురేష్, జాగర్లమూడి రఘు, గుంటుపల్లి కోటేశ్వరరావు, చెన్నుపాటి బుల్లిబాబు, కంచర్ల సుధాకర్ ముంతాజ్, కల్పన అనుబంధ సంఘాల నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విశ్వబ్రాహ్మణ సంఘ పట్టణ అధ్యక్షుడిగా "పోతులూరయ్య"



సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్ న్యూస్: సత్తెనపల్లి పట్టణ విశ్వబ్రా హ్మణ సంక్షేమ సంఘంలో యువజన సంఘం ఏర్పాటు చేసా రు. యువజన సంఘం అధ్యక్షు లుగా కోటగిరి గోపి ప్రసన్న కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. విశ్వబ్రాహ్మణ సంఘ పట్టణ అధ్యక్షుడిగా రిటైర్డ్ ఉపాధ్యాయుడు కోట గిరి పోతులూరయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. విశ్వబ్రాహ్మణ సంఘం పట్టణ నూతన కమిటీని స్థానిక వేద కళాశాలలో జరిగిన సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా చింతాడ రమేష్, ప్రధాన కార్యదర్శిగా భాస్కరాచారి, కోశాధికారిగా వంగిపురపు సూర్యనారాయణ లను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వీరితో పాటు ఉపాధ్యక్షులుగా వానపా ముల రత్నాచార్యులు, తంగేళ్లపల్లి గురుభూష ణాచారి, సుంకర ఉమామహేశ్వరచారి, సిద్దు శ్రీనివాస్, కార్యదర్శిగా కోటగిరి గోపి ప్రసన్న కుమార్, మహంకాళి వెంకట గోవిందా చారి, ముమ్మడి అనంత చారి, తిపర్తి శంకర్ బాబు ప్రధాన సలహాదారునిగా రంగు నాగభూషణం ఆడిట్ కమిటీ సభ్యునిగా రొంపిచర్ల పురు షోత్తం, మరో పదిమంది సభ్యులు గా ఎన్నికయ్యారు. అడ్ హక్ కమిటీ చైర్మన్ చింతాడ రమేష్, వంగిపురపు కోటేశ్వరరావులు ఎన్నికల అధికారులుగా వ్యవహరిం చారు. నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం కార్తీకమా సం చివరి ఆదివారం( డిసెంబర్ 10వ తారీఖున) నిర్వహించడం జరుగు తుందని వారు తెలిపారు.

## 10న పెన్షనర్ల రాష్ట్ర సదస్సును జయప్రదం చేయండి..!

**సిపిఐ పల్నాడు జిల్లా కార్యవర్గ సభ్యుడు నరిశేటి వేణుగోపాల్**

సత్తెనపల్లి, మేజర్‌న్యూస్ రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్నటు వంటి పెన్షన్లను 2,750 నుండి 6,000 రూపాయలకు పెంచాలని, 3,000 ఇస్తున్న పెన్షన్లను 7,000 లకు పెంపు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల10 వ తేదీన" విజయవాడలో జరుగు రాష్ట్ర సదస్సు" ను విజయవంతం చేయాలని పలనాడు జిల్లా సిపిఐ కార్య వర్గ సభ్యులు నరిసేటి వేణుగోపాల్ పిలుపు నిచ్చారు. ఈ సదస్సుకు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె. రామకృష్ణ, సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వ రావు తదితరులు ముఖ్య అతిథులుగా హాజరు కాను న్నారని ఆయన చెప్పారు. వివిధరకాల పెన్షన్ లబ్ధిదారులు అందరూ విజయవాడలో నవంబర్-10న జరగనున్న సదస్సు కు హాజరై జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రతినిత్యం పెరుగుతున్న నిత్యావసర వస్తు ధరలకు అనుగుణంగా సామాన్య, మధ్యతరగతి ప్రజల పెన్షన్స్ పెంపుచేయాలని సిపిఐ నేతలు నరిశేటి. వేణుగోపాల్, పి.యిర్మీయా లు డిమాండ్ చేశారు.

## వంతెనపై నుండి క్రింద పడి వ్యక్తి మృతి.....



యడ్లపాడు,మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన యడ్లపాడులో వంతెన పై నుండి క్రింద పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన సోమవారం చోటు చేసుకుంది. స్థానిక పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం తెనాలి రామలింగేశ్వర నగర్ కు చెందిన ప్రభు కుమార్ (29)జాతీయ రహదారి పై చిలకలూరిపేట వైపునుండి గుంటూరు వైపు వెళ్తున్న క్రమంలో యడ్లపాడు వద్ద ద్విచక్ర వాహనం అదుపు తప్పి వంతెన పైనుండి కింద పడి అక్కడికక్కడే మృతి చెందాడు.స్థానిక పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్.ఐ పి.సురేష్ తెలిపారు.

# 13న దీపావళి సెలవు

## ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య. బ్యూరో**

ఆంధ్రప్రదేశ్‌లో దీపావళి పండుగ సెలవును ఈ నెల 13వ తేదీకి మారుస్తూ ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసింది. 13న సాధారణ సెలవుగా ప్రకటిస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) కేఎస్ జవహర్ రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. గతంలో ప్రభుత్వం విడుదల చేసిన సెలవుల జాబితా ప్రకారం ఈ నెల 12న (ఆదివారం) దీపావళి సెలవుగా ఉంది. ఈ క్రమంలో సాధారణ సెలవులు, ఆప్షనల్ సెలవుల జాబితాలో స్వల్ప మార్పులు చేశారు. నవంబర్ 13వ తేదీన (సోమవారం) ఆప్షనల్ హాలిడే బదులుగా సాధారణ సెలవుగా ప్రభుత్వం ప్రకటించింది.

# ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**




ప్రజలు తమ సమస్యల పరిష్కారానికి స్పందన కార్యక్రమంలో అందించిన ఫిర్యాదులను సజావుగా పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని జిల్లా సంయుక్త కలెక్టర్ జి. రాజకుమారి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని ఎస్ ఆర్ శంకరన్ సమావేశం మందిరంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక స్పందన కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ జి రాజకుమారి , డిప్యూటీ కలెక్టర్ రవీంద్ర , ట్రైనీ కలెక్టర్ కే స్వాతి , డిఆర్ఓ కే.చంద్రశేఖర రావు , గుంటూరు రెవిన్యూ డివిజనల్ అధికారి పి.శ్రీకర్ వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి 154 అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా సంయుక్త కలెక్టర్ జి. రాజ కుమారి పెండింగ్ లో ఉన్న పిటిషన్లు, బియాండ్ ఎస్ఎల్ఏ లో ఉన్న పిటిషన్లపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరిస్తూ ఎట్టి పరిస్థితుల్లోనూ పిటిషన్లు పరిష్కరించకుండా బియాండ్ ఎస్-ఎల్ లోకి వెళ్ళరాదని అధికారులకు సూచించారు. పెండింగ్ ఫిర్యాదులను వెంటనే పరిశీలించి పరిష్కరించా లన్నారు. పరిష్కరించిన ఫిర్యాదులు తిరిగి రీ ఓపెన్ కాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. రీ ఓపెన్ అయిన పిటీషన్లను క్షుణంగా పరిశీలించి వెంటనే సంబంధిత అధికారులు పరిష్కరించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ జే.మోహన్ రావు, పీడీ డిఆర్డిఏ హరిహర నాథ్, సాంఘీక సంక్షేమ శాఖ డిడి మధుసూధనరావు, డిఎం అండ్ హెచ్ ఓ డా. శ్రావణ బాబు, సిపిఓ శేషశ్రీ, పంచాయతీరాజ్ ఎస్ఈ బ్రహ్మయ్య, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ సురేష్ , జిల్లా వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు, పౌరసరఫరాల అధికారిణి కోమలి పద్మ, తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# అవకాశాలు కల్పిస్తే మట్టిలోంచి మాణిక్యాలు వస్తాయి

## డాక్టర్ మంగాదేవి




ఢిల్లీ పబ్లిక్ స్కూల్ నిర్వహించిన పోటీలలో గెలుపొందిన చౌడవరం బాల కుటీర విద్యార్థులు

**గుంటూరు, మేజర్ న్యూస్ :** అవకాశాలు కల్పిస్తే మట్టిలోంచి మాణిక్యాలు వెలువడి వెలుగులు విరజిమ్ముతాయని బాలకుటీర్, చేతన వ్యవస్థాపకురాలు డాక్టర్ మంగాదేవి అన్నారు. శ్రీవెంకటేశ్వర బాలుకుటీర్, చేతన, చౌడవరం విద్యార్థులు "ఢిల్లీ పబ్లిక్ స్కూల్" నిర్వహించి కాంపిటెన్సియా 2023లో పాల్గొని చిత్రలేఖనం, స్పెల్ బి, వాద్య సంగీతం, క్రీడల్లో బహుమతులు సాధించి,తమ సత్తా చాటారు. ఈ సందర్భంగా నిర్వహించిన అభినందన సభలో బాలకుటీర్, చేతన వ్యవస్థాపకురాలు డాక్టర్ ఎన్.మంగాదేవి మాట్లాడుతూ, 21 గ్రామాల నుంచి చేతనలోని పాఠశాలలకు హాజరువుతున్న విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి అవసరమైన అన్ని సదుపాయాలు బాలకుటీర్ కల్పిస్తోందని, ఈరోజు విద్యార్థులు ఆ అవకాశాలు అందిపుచ్చుకొని, తమ ప్రతిభను నిరూపించుకోవడం పట్ల ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఇలాగే భవిష్యత్తులో ఈ విజయ పరంపరను కొనసాగిస్తూ ప్రతి ఒక్క విద్యార్థి జీవితంలో అన్నిరంగాల్లో విజయకేతనం ఎగరవేయాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో బాలకుటీర్ సిఏవో దుర్గారఘురామ్, చేతన కార్యనిర్వాహకురాలు మరుద్వతి , ప్రిన్సిపల్స్ యం.డి.నస్రీన్, లక్ష్మీ ప్రసన్న, మల్లికార్జునరావు, వెంకటేశ్వరరావు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు మూడు సెంట్లు స్థలం చారిత్రాత్మక నిర్ణయం

## ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి

**దాచేపల్లి మేజర్ న్యూస్:** ప్రజలకు ప్రభుత్వానికి వార్డుల పని చేసే జర్నలిస్టులకు మూడు సెంట్లు స్థలం ఇవ్వాలని కోవటం చారిత్రాత్మక నిర్ణయమని గురజాల ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి అన్నారు ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి తీసుకున్న నిర్ణయం పై ఏపీయూడబ్ల్యుజే దాచేపల్లి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం దాచేపల్లి ఆర్ అండ్ బి బంగ్లాలో ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలుపుతూ ఆయన చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా కాసు మహేష్ రెడ్డి మాట్లాడుతూ, సమాజ హితం కోరే వారిలో జర్నలిస్టులు ప్రథములుగా ఉంటా రన్నారు. సమాజంలోని సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి తెలియజేసి పరిష్కారంలో వారధిలా పనిచేస్తున్నారు అన్నారు. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు తెలుస్తున్నాయంటే జర్నలిస్టుల కృషి అమోఘం అన్నారు. సమాజ హితం కోరే పరిస్థితుల్లో




కుటుంబాన్ని కూడా మర్చిపోతున్నా రన్నారు. కూడు గూడు గుడ్డ లాంటివి ప్రతి మనిషికి అవసరమేనని ఇందులో జర్నలిస్టులు కూడా ఒక భాగం అన్నారు. ప్రభుత్వం ఎంత చేసిన తక్కువే అన్నారు. వ్యాప్తంగా లక్షలాది మంది జర్నలిస్టులు ఉన్నారని సొంత ఇల్లు కట్టుకోవడానికి మూడు సెంట్లు స్థలం ఇవ్వాలని ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి మంచి పరిణామం అన్నారు. వైసిపి ప్రభుత్వం అన్ని వర్గాలను ఆదుకుం టుందన్నారు. సంక్షేమ పథకాలను అర్హులైన వారికి అందజేస్తుందన్నారు. ఎక్కడైనా లోపాలు ఉంటే, మా దృష్టికి తీసుకు రావాలని సూచించారు. భవిష్యత్తులో జర్నలిస్టులకు మరిన్ని సదుపాయాలు కల్పించే విధంగాకృషి చేస్తామన్నారు. అనేక సంవత్సరాలుగా వివిధ పత్రికల్లో పని చేస్తున్న వివిధ పత్రికల్లో పనిచేస్తున్న ప్పటికీ కొందరికి అక్రిడేషన్ లేవైనా లేవన్న విషయాన్ని సాటి జర్నలిస్టులు తెలిపారు అన్నారు. ఇలాంటి వారిని దృష్టిలో ఉంచుకుంటా మన్నారు. ప్రభుత్వం సూచించిన విధంగా అక్రిడేషన్ జర్నలిస్టులకే కాకుండా, అక్రిడేషన్ లేని వారికి కూడా ఇళ్ల స్థలాలు ఇచ్చే విధంగా కృషి చేస్తానన్నారు. రెండు మూడు వారాల్లో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చే విధంగా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సుబ్బమ్మ సాంబయ్య, జడ్పీటిసి మూలగుండ్ల కృష్ణకుమారి ప్రకాష్ రెడ్డి, వైసిపి జిల్లా ఉపాధ్యక్షులు షేక్ జాకీర్ హుస్సేన్,వైసిపి జిల్లా ఎగ్జిక్యూటివ్ నెంబర్ మందపాటి రమేష్ రెడ్డి,నడికుడి మాజీ సర్పంచ్ బుర్రి విజయ కుమార్ రెడ్డి, పట్టణ, మండల కన్వీనర్లు కోట కృష్ణ టమాటా సుభాని, దాచేపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వినుకొండ అజయ్ కుమార్, ప్రెస్ క్లబ్ కార్యదర్శి అశోక్, సీనియర్ జర్నలిస్టులు బలుగూరి నరసింహారావు, మాతంగి రాంబాబు, వేల్పూర్ గణపతి రావు, పువ్వాడ అమర్ శివప్రసాద్ తదితర జర్నలిస్టులు పాల్గొన్నారు.

# జగన్ దీక్షా దక్షతకు సంకేతం ప్రజా సంకల్పం

- జీడీసీసీ ఛైర్మన్ లాలుపురం రాము
- ప్రజా సంకల్ప యాత్రకు ఆరేళ్లు పూర్తి

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

జగన్ దీక్షాదక్షతకు తిరుగులేని సంకేతంగా ప్రజా సంకల్ప యాత్ర చరిత్రలో సజీవంగా నిలిచిపోతుందని జీడీసీసీ బ్యాంకు ఛైర్మన్ రాతంశెట్టి సీతారామాంజనేయులు (లాలుపురం రాము) వ్యాఖ్యానించారు. ప్రజా సంకల్పయాత్రలో అన్ని వర్గాలను పలకరించిన వైఎస్ జగన్ తాను ముఖ్యమంత్రి అయ్యాక 'నవరత్నాలతో' పేద, మధ్య తరగతి వర్గాలకు అండగా నిలిచారని తెలిపారు. తద్వారా పేదల కన్నీళ్లు తుడిచి వారి గుండెల్లో కొలువయ్యారని కొనియాడారు .ప్రజాసంకల్ప యాత్ర' ఆరేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా బృందావన్ గార్డెన్స్‌లోని ప్రభుత్వ విప్ లేళ్ళ అప్పిరెడ్డి క్యాంపు కార్యాలయంలో పలువురు పార్టీ నేతలతో కలిసి లాలుపురం రాము దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. గుంటూరు అర్బన్ బ్యాంక్ డైరెక్టర్, వైసీపీ గుంటూరు క్లస్టర్ - 4 అధ్యక్షుడు బందా రవీంద్రనాథ్ అధ్యక్షతన సోమవారం ఈ కార్యక్రమం జరిగింది. లాలుపురం రాము మాట్లాడుతూ దివంగత మహానేత డాక్టర్



వైయస్ రాజశేఖరరెడ్డి స్ఫూర్తితో ప్రజా సంకల్ప యాత్ర పేరిట ఏడాదిన్నర పాటు శక్తి వంచన లేకుండా సీఎం జగన్ రాష్ట్రం మొత్తం తిరిగారని తెలిపారు. ఆ సందర్భంలో ప్రతి ఒక్కరినీ పలకరిం చారని, పౌరుల కన్నీళ్ళు స్వయంగా చూడడంతో పాటు వారి బాధలను అర్థం చేసుకున్నారని... అప్పటి నుంచి సమాజన్ని మార్చాలన్న వజ్ర సంకల్పంతో విప్లవాత్మకమైన సామాజిక సంస్కరణలకు శ్రీకారం చుట్టినట్లు వెల్లడించారు. గుంటూరు అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ బందా రవీంద్రనాథ్ మాట్లాడుతూ, నేటి జగన్ సుపరిపాలనకు ఆనాటి సంకల్ప యాత్రలోనే బీజం పడినట్లు చెప్పారు. పాదయాత్రలో గుర్తించిన అంశాలను, పాలనకు అనుగుణంగా పలు మార్పులు చేసి, ఉన్న చట్టాల్లో సవరణలు చేస్తూ.. నీతివంతంగా జగన్ పాలన సాగిస్తున్న తీరు అత్యద్భుతమని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బత్తుల దేవానంద్, క్లస్టర్ అధ్యక్షులు నూనె ఉమామహేశ్వరరెడ్డి, బైరెడ్డి రంగారెడ్డి, భాస్కర్, కార్పొరేటర్లు ఈచంపాటి వెంకటకృష్ణ (ఆచారి), మోతుకూరి వెంకటరత్నం, మార్కెట్ బాబు, అచ్చాల వెంకటరెడ్డి, గురవయ్య, పడాల సుబ్బారెడ్డి, టిఎల్వీ వీరాంజనేయులు, గీతా మందిరం ఛైర్మన్ వెలుగూరి అభయశ్రీ ప్రసాద్, అన్నదాన సత్రం ఛైర్మన్ పోకల వసంత్, రంగనాయక దేవస్థానం ఛైర్మన్ వెంకటరమణ, గుంటూరు అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ నూతలపాటి వెంకటేశ్వరరావు, నగర నేతలు సురసాని వెంకటరెడ్డి, ఉడతా కృష్ణ, గనిక జాన్సీ, మాదాసు కిరణ్, అరవ తిమ్మరాజు, గంగాధరరెడ్డి, సత్యనారాయణరెడ్డి, సంజీవరెడ్డి, తాడేపల్లి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# షణ్ముఖ వ్యూహంతో... అధికార వైసీపీకి చెక్..!!

**(మొదటి పేజీ తరువాయి)**

మూడు మాసాల క్రితం పవన్ కళ్యాన్ చేసిన వ్యాఖ్యలు వ్యూహంలో భాగమేనని భావిస్తున్నారు. పవన్ వ్యాఖ్యలతో వాలంటీర్ల వ్యవస్థ బగ్గుమన్నప్పటికీ ఆయన స్టాండును మార్చుకోలేదు. ఈవిషయంలో జనసేనానిపై ఎన్ని విమర్శలు వచ్చినా పట్టించుకోలేదు.ప్రభుత్వంలోని మంత్రులు, ఎమ్మెల్యేలు, వైసిపి శ్రేణులు పవన్ వ్యాఖ్యలపై కౌంటర్లు ఇస్తుండటంతో ఒక సమయంలో టిడిపి కూడా మౌనంగా ఉండాల్సి వచ్చింది. అయితే పవన్ వ్యాఖ్యలు వాలంటీర్ల వ్యవస్థ కొందరు చేస్తున్న చర్యపై మాత్రమే మాట్లాడారని టిడిపి సమర్ధించింది. అయితే ఇదంతా ఒక వ్యూహం ప్రకారమే పవన్ మాట్లాడారని కొందరు వ్యాఖ్యానించారు. దీంతో ప్రజల ఫోకస్ అంతా వైసిపి వర్సెస్ జనసేన అంటూ సాగటానికేనిని వ్యాఖ్యానించారు. ఈ ప్రచార పర్వంలో టిడిపి చాలా వెనుబడిందని చెప్పవచ్చు. ఈ నేపథ్యంలో చంద్రబాబు అరెస్టు విషయం దేశ వ్యాప్తంగా ప్రకంపనలు రేగింది. దీంతో ఫోకస్ మొత్తం చంద్రబాబు వైపు మళ్ళింది. ఇదిఇలావుండగా, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి కూడా జనసేన అధినేతపై తీవ్ర వ్యాఖ్యలు చేయడంతో ప్రచారం మరింత ముదిరింది. ఈ వ్యవహారంలో టిడిపి వాయిస్ ప్రజలు పట్టించుకోకుండా ముఖ్యమంత్రి జగన్ కూడా వ్యూహాత్మకంగా విమర్శలు చేస్తున్నట్లుగా భావిస్తున్నారు. ఇదిలావుండగా, చంద్రబాబు అరెస్టు ప్రజల్లో కొంత సానుబూతి తీసుకొచ్చిందనడంలో ఏ మాత్రం సంఏహం లేదు. దీనిని క్యాష్ చేసుకునే క్రమంలో జనసేనాని చంద్రబాబు కలిసి వచ్చఇన తరువాత రెండు పార్టీలు కలిసి పోటీ చేస్తాయని ప్రకటించడంతో అప్పటి వరకు ఊగిసలాటలో ఉన్న టిడిపి,జనసేన బంధం దృఢంగా మారింది. దీంతో రాజకీయాలు కూడా ఒక్క సారిగా మారిపోయాయి. రెండు పార్టీలు కలిస్తే కష్టమేనన్న భావన ప్రజల్లో తీసుకురావడంలో టిడిపి, జనసేన నాయకులు సక్సెస్ అయ్యారు.

**పొత్తు లేకపోతే జిల్లాలో 4 సీట్లపై తీవ్ర ప్రభావం:**

బిజేపి ఆడుతోన్న రాజకీయ చదరంగంలో టిడిపి, బీజేపి, జనసేన కలిసే సూచనలు కనిపించడంలేదు. అయితే టిడిపి,జనసేన కలిసి పోటీ చేస్తే ఉమ్మడి గుంటూరు జిల్లాలో సుమారు 12 నియోజక వర్గాలలో తీవ్ర భ్రావం చూపే అవకాశం ఉంది. ముఖ్యంగా పల్నాడు జిల్లాలోనే నాలుగు నియోజక వర్గాలలో తీవ్ర ప్రభావం చూపే అవకాశాలు కన్పిస్తున్నాయి. ముఖ్యంగా నర్సరావుపేట, గురజాల, పెదకూరపాడు, సత్తెనపల్లి నియోజక వర్గాలలో జనసేన ప్రభావం ఉంటుందని భావిస్తున్నారు. గురజాలలో సుమారు 27 నుంచి 30 వేల వరకు కాపు సామాజిక ఓట్లు ఉన్నట్లు తెలుస్తోంది. అదే విధంగా పెదకూరపాడు, సత్తెనపల్లిలో కూడా 20 నుంచి 25 వేల కాపు ఉన్నట్లు చెపుతున్నారు. జనసేన టిడిపిలో కలిస్తే ఒక రకమైన ఫలితాలు ఉంటాయి. లేని పక్షంలో ఫలితాలు మరోరకంగా ఉంటాయన్న ప్రచారం జరుగుతుంది.

# ప్రజా చైతన్య యాత్రలకు శ్రీకారం చుట్టిన జనసేన



పిడుగురాళ్ళ టౌన్, మేజర్‌న్యూస్: జనసేన పార్టీ ఆధ్వర్యంలో ప్రజా చైతన్య యాత్ర ద్వారా ప్రజలలో వైసిపి అరాచకాలు అక్రమాలను తెలియజేసి ప్రజలను చైతన్యవంతులు చేయడం జరుగుతుందని, గురజాల నియోజకవర్గంలో నవంబర్ 5వ తేదీ నుండి ప్రజాచైతన్య యాత్రలకు శ్రీకారం చుట్టినట్లుగా జనసేన నాయకుడు కామిశెట్టి రమేష్ తెలిపారు. పిడుగురాళ్ల పట్టణంలోని జనసేన పార్టీ కార్యాలయంలో సోమవారం సాయంత్రం విలేకరుల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకుడు కామిశెట్టి రమేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం చేస్తున్న ధమనకాండను ప్రజలకు వివరించి, టిడిపి జనసేన పార్టీ గెలుపు కోసం కృషి చేయడం జరుగుతుందన్నారు. జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు, జనసేన, టిడిపి సమన్వయంగా పనిచేస్తూ రాబోయే ఎన్నికలలో వైసీపీని ఇంటికి పంపించేదాకా తమ పోరాటం ఆగదన్నారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా చేస్తుంటే, గురజాల నియోజకవర్గంలో ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి జగన్ బాటలో పయనిస్తూ అప్పులను ప్రజల నెత్తిన రుద్దుతున్నారన్నారు. పట్టణంలో నూతనంగా నిర్మిస్తున్న మున్సిపల్ కార్యాలయాన్ని తాకట్టుపెట్టి రోడ్లు అభివృద్ధి చేస్తాననటం వైసిపి పార్టీ కే చెల్లిందనీ, గతంలో ఏ ప్రభుత్వంలో ఇలా అప్పులు చేసి రోడ్లు అభివృద్ధి చేసిన దాఖలాలు లేవు అన్నారు. గత ఎన్నికల ప్రచారంలో అవి చేస్తాం ఇవి చేస్తాం అంటూ గొప్పలకు పోయిన ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి ఇప్పుడు అభివృద్ధి కోసం అప్పులు చేస్తే తప్పేంటి అంటున్నారని ఆయన ఎద్దేవా చేశారు. ఇలాంటి అసమర్థ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఎలా నమ్ముతారన్నారు. జనసేన పార్టీ చేపట్టిన ప్రజా చైతన్య యాత్రలో నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని సందర్శించటం జరుగుతుందని, ఆయా గ్రామాలలో టిడిపి, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంగా ప్రజలను చైతన్యవంతులు చేయటం జరుగుతుందన్నారు. అలాగే ప్రతి ఒక్కరిని పలకరించి వారి సమస్యలను తెలుసుకొని, గ్రామంలోని సమస్యలను తెలుసుకోని ఆయా సమస్యలు పరిష్కారం అయ్యేలా జనసేన టిడిపి ఆధ్వర్యంలో మేనిఫెస్టోని తయారు చేయడం జరుగుతుందన్నారు. ప్రజా చైతన్య యాత్రలో జనసైనికులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. గురజాల నియోజకవర్గంలో నవంబర్ 5వ తేదీ నుండి ప్రజా చైతన్య యాత్ర ప్రారంభమైందని అన్నారు. దీనిలో భాగంగా ఆదివారం గురజాల మండలంలోని తేలుకుట్ల గ్రామంలో ప్రజా చైతన్య యాత్ర కార్యక్రమం నిర్వహించి గ్రామంలో టిడిపి జనసేన పార్టీల ను పటిష్టం చేయడంతో పాటు గ్రామంలోనీ సమస్యలను తెలుసుకోవడం జరిగిందన్నారు. అలాగే నేడు పిడుగురాళ్ల మండలంలోని గుత్తికొండ గ్రామంలో ప్రజా చైతన్య యాత్ర నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి బి శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి అంబటి మల్లీ, దాచేపల్లి మండల అధ్యక్షుడు మందపాటి దుర్గారావు, గురజాల అధ్యక్షుడు ఉప్పెడి నరసింహారావు, మాచవరం అధ్యక్షుడు బొమ్మిశెట్టి శ్రీనివాసరావు, నాయకులు కళ్యాణ్, వెంకటరమణ, ప్రసాద్, రమేష్, కోటేశ్వరరావు, పవన్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశారదా హైస్కూల్ సమస్యలు పరిష్కరించాలి



చిలకలూరిపేట, మేజర్‌న్యూస్: పట్టణంలోని పెదనంది పాడు రోడ్డులో గల శ్రీ శారద జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను ఉన్నత అధికారులు పరిశీలించి తక్షణమే సమస్యలను పరిష్కరించాలని ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘం, భారత కమ్యూనిస్టు పార్టీ ప్రతినిధి బృంద నాయకులు తెలిపారు. ఆదివారం పాఠశాలకు సంబంధించిన పేరెంట్స్ కమిటీ చైర్మన్, కమిటీ సభ్యులు ప్రెస్ మీట్ ఏర్పాటు చేసి పలు సమస్యలను తెలిపిన నేపథ్యంలో, సోమవారం ప్రతినిధి బృందం పాఠశాలను సందర్శించి విద్యార్థులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసు కోవడం జరిగింది. అనంతరం విద్యార్థులు తెలిపిన సమస్యలను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు దృష్టికి తీసుకువెళ్లడం జరిగినది. అనంతరం నాయకులు మధ్యాహ్న భోజన కార్యక్రమాన్ని పరిశీలించారు. విద్యార్థులు తెలిపిన సమస్యలను పరిష్కరించకపోతే ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని నాయకులు తెలిపారు. పాఠశాలను సందర్శించిన ప్రతినిధి బృందంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు మేకపోతుల నాగేశ్వరరావు, సిపిఐ పట్టణ కార్యదర్శి పేలూరి రామారావు, నాయకులు ఆరాధ్యుల రామకృష్ణ, బొంతా భగత్ సింగ్, మీడియా ప్రతినిధులు పఠాన్ బాజీ, అన్నపరెడ్డి శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

## సామాజిక పెన్షనర్ల రాష్ట్ర సదస్సును విజయవంతం చేయాలి



నాదెండ్ల, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ఇప్పుడు ఇస్తున్న పెన్షన్లను రూ. 2,750 నుండి రూ. 6వేలకు పెంచాలని, వికలాంగులు, విభిన్న ప్రతిభావంతుల వస్తున్న రూ. 3వేలు పెన్షన్లను రూ 7వేలకు పెంచా లని సీపీఐ ఏరియా కార్యదర్శి నాగబైరు రామసు బ్బాయమ్మ సోమవారండిమాండ్ చేశారు. ఈ మేరకు వివిధ వార్డు సచివాలయాల్లో సచివాలయ కార్యదర్శులకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వయోవృద్ధులు తమ యావత్తు జీవితకాలాన్ని కుటుంబంకోసం, సంపద సృష్టికోసం, సమాజాభివృద్ధికోసం అంతిమంగా దేశ ప్రయోజనాలకోసం తమ శక్తి సామర్థ్యాలను దారపోసి అలసిపోయి ఉంటారని తెలిపారు. వీరితో పలు జీవన రంగాలలో అలుపెరుగక శ్రమించిన ఈ కార్మిక, కర్షక, నిరుపేద, బడుగు బలహీన వర్గాల వారికి వృద్ధాప్యంలో గౌరవప్రదంగా జీవించడానికి తగినంతగా పెన్షన్ అందించాల్సిన బాధ్యత మన ప్రభుత్వాలపై ఉందన్నారు. పెన్షనర్ల సమస్యల సాధన కోసం ఈ నెల 10వ తేదీన విజయవాడలో సామాజిక పెన్షనర్ల రాష్ట్ర సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సదస్సులో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ, సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు, సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియే షన్ రాష్ట్ర కార్యదర్శి కె రామచంద్రరావు. తదితరులు పాల్గొననున్నారని తెలిపారు. ఈ సదస్సుకు పెద్ద సంఖ్యలో వివిధరకాల పెన్షన్ లబ్దిదారులు పాల్గొని విజయ వంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో సీపీఐ పట్టణ కార్యదర్శి పేలూరి రామారావు, ఏపీ మహిళా సమాఖ్య సభ్యులు పాల్గొన్నారు.

## 8న జరిగే విద్యార్థి సంఘాల బంద్ ని జయప్రదం చేయండి: గంటా గోపి



పెదకూరపాడు, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రజల అభీష్టానికి వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వం తీసుకున్నటువంటి వైజాగ్ స్టీల్ ప్లాంట్ ని ప్రైవేటీకరణ చేయాలని నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ స్టీల్ ప్లాంట్ పరిరక్షణ సమితి మరియు వామపక్షాల ఆధ్వర్యంలో వెయ్యి రోజుల రిలే నిరాహార దీక్షలు అయిన సందర్భంగా వామపక్ష విద్యార్థిసంఘాలు మరియు యువజన కాంగ్రెస్ పిలుపుమేరకు ఈనెల 8వ తారీకు జరిగే బందులో పల్నాడు జిల్లా వ్యాప్తంగా యూత్ కాంగ్రెస్ నాయకులు, పాల్గొనాలని బందును జయప్రదం చేయాలని పల్నాడు జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గంటా గోపి అన్నారు మండలంలోని లింగాపురం గ్రామం లో తన కార్యాలయంలో ఏర్పాటు చేసినటువంటి విలేక రుల సమావేశంలో గంటా గోపి మాట్లాడుతూ ఎంతో మంది ప్రాణ త్యాగాల ఫలితమే నేటి వైజాగ్ స్టీల్ ప్లాంట్ అని అటువంటి స్టీల్ ప్లాంట్ ని ప్రైవేటీకరణ చేయాలని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని నేటి వైసీపీ ప్రభుత్వం వ్యతిరేక గళం వినిపించి రాష్ట్ర ప్రజల పక్షాన పోరాడాల్సింది పోయి కేంద్రం తీసుకున్న నిర్ణయానికి వత్తాసు పలికేలా తన చర్యలు ఉండటాన్ని గంటా గోపి ఖండించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ నాయకులు ముప్పర ఉదయ శంకర్ కటారి సురేంద్ర భోగి శెట్టి గోపి మల్లెల యశ్వంత్ శివ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## అదనపు ఎస్ఐ గా కె.శ్రీనివాసరావు



యడ్లపాడు,మేజర్‌న్యూస్: చిలకలూరిపేట రూరల్‌సర్కిల్ పరిధి లోని యడ్లపాడు పోలీస్‌స్టేషన్‌కు అదనపు ఎస్ఐగా కె శ్రీనివాస రావు సోమవారం బాధ్యతలు చేపట్టారు. ప్రస్తుతం పల్నాడు జిల్లా హెడ్‌క్వార్టర్ నరసరావు పేటలో స్పెషల్ బ్రాంచ్‌లో ఎస్ఐగా విధులు నిర్వహి స్తున్న ఆయన బదిలీపై ఇక్కడకు వచ్చినట్లు ఎస్.ఐ పి.సురేష్ తెలిపారు. కొత్తగా వచ్చిన అదనపు ఎస్ఐ శ్రీనివాసరావుకు ఎస్ఐ పి సురేష్, సిబ్బందితో కలిసి పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

## కన్నా కార్యాలయంలో టిడిపి కమిటీ సమావేశం




సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్: పట్టణంలోని రఘురాం నగర్‌లో ఉన్న కన్నా లక్ష్మీనారాయణ కార్యాలయంలో సోమవారం సత్తెనపల్లి మండల టిడిపి కమిటీ సమా వేశం జరిగింది. సమావేశానికి మండల పార్టీ అధ్యక్షుడు ఆళ్ల అమరేశ్వరరావు అధ్యక్షత వహించారు. సమావేశంలో పాల్గొన్న టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ కన్నా లక్ష్మీనా రాయణమాట్లాడుతూ.. మండలంలోని క్లస్టర్ యూనిట్ ఇన్చార్జీలు ముసాయిదా ఓటర్ జాబితాలను పరిశీలిం చాలన్నారు. అనర్హుల ఓట్లు ఉంటే అధికారులకు ఫిర్యాదు చేయాలన్నారు. మరణించిన వారి ఓట్లను తొలగిం చేందుకు కూడా అధికారులకు ఫిర్యాదు చేయాలన్నారు. డబల్ ఎంట్రీలు ఉన్నా కానీ అధికారులకు సమాచారం అందించాలన్నారు. అర్హులైన వారిని ఓటర్లుగా నమోదు చేయించాలన్నారు. అర్హుల ఓట్లను తొలగిస్తే వెంటనే వారిని తిరిగి ఓటర్లుగా నమోదు చేయించాలన్నారు. "బాబు షూరిటీ-భవిష్యత్ గ్యారెంటీ" కార్యక్రమం పై ఇంటింటికి తిరిగి ప్రజలకు తెలియజేయాలన్నారు. మినీ మేనిఫెస్టో గురించి ప్రజలకు తెలియ చెప్పాలన్నారు. ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించాలన్నారు. రానున్న ఎన్నికల్లో విజయ మే ధ్యేయంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభి మాను లు పనిచేయాలన్నారు. జనసేన- టిడిపి కలయి కపై కూడా చర్చించారు. కుటుంబ సాధికార సారధులకు పలు అంశాల గురించి తెలియజేశారు. ముందుగా ఎన్టీఆ ర్, డాక్టర్ కోడెల విగ్రహాలకు వారు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సోషల్ మీడియా ప్రధాన కార్య దర్శి సుధాకర్ రెడ్డి పలు అంశాల గురించి వివరిం చారు. సమావేశంలో నాయకులు ఆళ్ల సాంబయ్య, కె శ్రీనివా సరావు, మక్కపాటి రామచం ద్రరావు, కొనికినేని సత్యనా రాయణ, ఏ కుల రాజశేఖర్, అన్నదాసు వెంక టరామ య్య, కట్టా రమేష్, పచ్చ సుధీర్, వెనిగళ్ళ సదాశి వరావు, ఎర్ర వెంకటేశ్వరరావు, తుమ్మల ఏడుకొండలు, కోయ లక్ష్మయ్య తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# విద్య, వైద్యం గురించి మాట్లాడే హక్కు టిడిపికి లేదు: శ్రీనివాసరావు



మాచర్ల, మేజర్ న్యూస్: విద్య వైద్యం గురించి మాట్లాడే హక్కు తెలుగుదేశం పార్టీకి లేదని మాచర్ల ఎంపీపీ తనయులు మండల వైసీపీ నాయకులు బూడిద శ్రీనివా సరావు అన్నారు. విజయపురి సౌత్ హాస్పిటల్ లో చెట్టు కింద వైద్యం అందిస్తున్నారన్న తెలుగుదేశం పార్టీ నాయకుల ఆరోపణలకు ఆయన సోమవారం పట్టణంలోని ఎంపీపీ కార్యాలయంలో విలేకరుల సమా వేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత 2006లో 20 పడకల హాస్పిటల్ గా రూపుదిద్దారని, అప్పట్లోనే 14 మంది సిబ్బందిని నియమి ంచడం జరిగిందని తెలిపారు. 2021 లో మాచర్ల శాసనసభ్యులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి వి.పి.సౌత్ లో ఉన్న కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ని 5 కోట్ల రూపాయల తో 20 పడకల గా ఉన్న ఆసుపత్రిని 30 పడకల ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేయటం జరిగిందని, ఇప్పటికే హాస్పిటల్ 80 శాతం నిర్మాణ పనులు పూర్తయ్యా యని తెలిపారు. తెలుగుదేశం పార్టీకి ఉన్న మీడియాలో ప్రభుత్వం మీద దుష్ప్రచారం చేయడం తగదని తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ జూలకంటి బ్రహ్మారెడ్డి ఎక్కడో గుంటూరులో కూర్చోని మాట్లాడటం సరికాదని, ఎవరి ప్రభుత్వంలో ఎంత అభివృద్ధి చెందిందో అభివృద్ధి మీద బహిరంగ చర్చకు రావాలని అన్నారు. ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని అన్నారు. నియోజకవర్గంలో జరిగిన వైఎస్ఆర్పి సామాజిక సాధికార బస్సు యాత్రకు వచ్చిన జనాన్ని చూసి ఓర్వలేక బ్రహ్మారెడ్డి అలా మాట్లాడుతున్నారని బూడిద శ్రీనివాసరావు అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో కొత్తపల్లి సర్పంచ్ ఒరుగంటి జయప్రకాష్ రెడ్డి,రాయవరం మాజీ సర్పంచ్ నాగేంద్ర శ్రీనివాసరావు, చింతలతాండ సర్పంచ్ శ్రీను నాయక్, జమ్మలమడక సర్పంచ్ ముక్కు గురవయ్య,కంభంపాడు వై.ఎస్.ఆర్.సి.పి సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ అరికట్ల చంద్రశేఖర్ రెడ్డి ,ఉమ్మడి గుంటూరు జిల్లా గొర్రెల పెంపకందారుల యూనియన్ చైర్మన్ బూడిద సైదులు,కొప్పుల హనిమిరెడ్డి , వెంకట్రామయ్య,పెద్దిరాజు తదితర నాయకులు పాల్గొన్నారు.

## విశాఖ ఉక్కు కోసం 8న విద్యాసంస్థల బంద్



మాచర్ల టౌన్, మేజర్‌న్యూస్: ప్రభుత్వ రంగ సంస్థ అయిన విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రైవేటీకరణ చర్యలను మానుకోని, కడప ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణ పనులు ప్రారంభించాలనే డిమాండ్లో ఈ నెల 8న విద్యా సంస్థల బంద్ నిర్వహిస్తున్నట్లు ఎస్.ఎఫ్.ఐ పల్నాడు జిల్లా అధ్యక్షులు రాజు తెలిపారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ 32 మంది విద్యార్థులు, యువత ప్రాణత్యాగంతో విశాఖ ఉక్కు పరిశ్రమ ఏర్పడినట్లు వివరించారు. లక్షలాది మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి కల్పిస్తూ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు కోటాను కోట్ల రూపాయలు ట్యాక్స్ లాభాల రూపంలో నిధులు సమకూర్చిన విశాఖ ఉక్కును నేడు కార్పోరేట్ వ్యక్తులకు అప్పనంగా అప్పచెప్పేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కుట్ర చేస్తున్నట్లు వివరించారు. పల్నాడు జిల్లాలోని విద్యా సంస్థలు బందులో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. జిల్లా ఉపాధ్యక్షులు కె జ్యోతిష్ కుమార్, మండల కార్యదర్శి రాఘవ, వినుకొండ పట్టణ కార్యదర్శి చైతన్యకుమార్, నరేష్, దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

## మిగులు భూములు నిరుపేదలకు సాగు నిమిత్తం ఇవ్వాలి



యద్దపాడు,మేజర్‌న్యూస్: మండలంలోని మిగులు భూములు నిరుపేదలైన ఎస్సీ, ఎస్టీలకు సాగు చేసుకునేందుకు ఇవ్వాలని, ఈ విషయమై గత కొద్ది నెలల క్రితం ఏపీ గిరిజన సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో తాహసిల్దార్ కార్యాలయం వద్ద పలు ఆందోళన కార్యక్రమంలో నిర్వహించడం జరిగిందని, నూతనంగా బాధ్యతలు చేపట్టిన తహశీల్దార్ ఏపూరి కుటుంబ రావుకు ఏపీ గిరిజన సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు బి.శ్రీను నాయక్ వివరించి వినతిపత్రం అందజేశారు. ఆతరువాత కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శ్రీను నాయక్ మాట్లాడుతూ యద్దపాడు మండలంలో నిరుపే దలైన ఎస్సి, ఎస్టీ లకు సాగుచేసుకు నేందుకు 2 ఏకరాల చొప్పున ఇవ్వాలని వారుడిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండలం లోని గిరిజనసంఘ నాయకులు పాల్గొన్నారు.

## వైసిపి కార్యాలయంలో ప్రజా సంకల్పయాత్ర వేడుకలు



చిలకలూరిపేట, మేజర్‌న్యూస్: ముఖ్యమంత్రి శ్రీ వై.యస్.జగన్ మోహన్ రెడ్డి ప్రజాసంకల్ప పాదయాత్ర ప్రారంభించి ఆరు సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా స్థానిక వైసిపి కార్యాలయంలో వేడుకలు నిర్వహించారు. యువనాయకులు విడదల గోపి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు విశేషంగా పాల్గొన్నారు. తొలుత దివంగత నేత వై.యస్. రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూల మాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కటింగ్ చేసి ఆనందోత్సహంతో ఒకరికొకరు పంచిపెట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో మల్లెల రాజేష్ నాయుడు, వై.యస్.ఆర్.సీపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆరు వసంతాల ఉక్కు సంకల్పం

- ప్రజలకు చేరువ చేసిన ప్రజాసంకల్పయాత్ర.
- ప్రజా సంకల్ప యాత్ర ఆరు వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా భారీ ర్యాలీ నిర్వహించిన వైఎస్ఆర్సిపి



సత్తెనపల్లి రూరల్, మేజర్‌న్యూస్ : వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చేపట్టిన ప్రజా సంకల్ప యాత్రకు నేటితో ఆరు పూర్తి అయ్యింది.. ప్రతిపక్ష నేతగా ఉన్న వైఎస్ జగన్.. పార్టీని ప్రజల్లోకి తీసుకువెళ్లడంతో పాటు.. వారి సమస్యలను నేరుగా తెలుసుకున్నారు.. రైతులు, మహిళలు, కార్మికులు, ఉద్యోగులు, విద్యార్థులు.. ఇలా అన్ని వర్గాలను కలుస్తూ.. వారి సమస్యలను అధ్యయనం చేస్తూ.. తాను అధికారం లోకి రాగానే వాటి పరిష్కారానికి కృషి చేస్తానంటూ ముందు కు సాగారు వైఎస్ జగన్.. ప్రజా సంకల్ప పాదయాత్ర.. 2019 ఎన్నికల్లో వైసీపీకి ఘన విజయాన్ని తెచ్చిపెట్టడంలో కీలక భూమిక పోషించిందనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదని వైయస్సార్సీపీ నాయకులు పేర్కొన్నారు సోమవారం యాత్ర ఆరేళ్ల పూర్తి చేసుకున్న సందర్భంగా పార్టీ కార్యాలయం నుండి తాలూకా సెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు అనంతరం పట్టణమును పరిచోట్ల ఉన్న వైయస్సార్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాలకు పూల మాలవేసి నివాళులర్పించారు ఏరియా వైద్యశాలలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలు వురు నాయకులు మాట్లాడుతూ ప్రజా సంకల్ప యాత్ర అంటూ ఉక్కు సంక ల్పంతో పాదయాత్ర చేసిన వైఎస్ జగన్ చరిత్ర సృష్టించాదన్నారు.. అలాంటి పాదయాత్ర ఇవాళ్టికి ఆరేళ్లు పూర్తి చేసు కుంటుందని.. ఈ రోజును రాష్ట్రవ్యా ప్తంగా పండుగలా జరుపుకుంటు న్నామ న్నారు. ఈ పాదయా త్రలోనే నవర త్నాలకు బీజం ఏర్పడిందని ఆ పథకాలే సంకల్ప యాత్ర తో అధి కారంలోకి రాగలిగామని వారు వివరించారు ఈ కార్యక్రమాల్లో మున్సిపల్ నాయకులు చల్లంచర్ల సాంబశివరావు, పట్టణ, రూరల్ మండల పార్టీల అధ్యక్షులు సహరా మౌలాలి, రాయపాటి పురుషో త్తమరావు, ఏఎంసి చైర్మన్ పెండెం బాబురావు ,వైస్ చైర్మన్లు షేక్ నాగూర్ మీరాన్, కోటేశ్వరావు నాయక్, రాష్ట్ర రైతు సలహా మండల సభ్యులు కళ్ళం విజయ భాస్కర్ రెడ్డి పక్కాల సూరిబాబు , పల్నాడు జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షులు, అచ్యుత శివప్రసాద్, పల్నాడు జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ జానీ, పలువురు కౌన్సిలర్లు, ప్రజాప్రతి నిధులు, పార్టీ అనుబంధ విభాగాల బాధ్యులు ఉన్నారు.

## ప్రజాసంకల్ప యాత్ర చారిత్రాత్మకం: ఎమ్మెల్యే పిన్నెల్లి



మాచర్ల టౌన్, మేజర్‌న్యూస్: ముఖ్యమంత్రి వై.యస్.జగన్మోహన్ రెడ్డి ప్రతిపక్ష నాయకుడిగా ఉన్నప్పుడు ప్రజల సమస్యలు తెలుసుకునేందుకు చేపట్టిన ప్రజాసంకల్పయాత్ర చారిత్రాత్మకమని ప్రభుత్వ విప్ పల్నాడు జిల్లా అభివృద్ధి మండలి చైర్మన్ మాచర్ల శాసనసభ్యులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. ప్రజా సంకల్పయాత్ర సోమవారానికి ఆరు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రతిపక్ష నాయకుడుగా ఉన్నప్పుడు ప్రజల కష్టాలు బాధలను తెలుసుకోవడానికి రాష్ట్ర నలుమూలల ప్రజా సంకల్పయాత్ర చేపట్టి ప్రజల కష్టాలను బాధలను సమస్యలను తెలుసుకుని, తమ ప్రభుత్వం రాగానే సంక్షేమ పాలన అందిస్తానని ప్రజలకు మాటిచ్చి, ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వం రాగానే నవరత్నాల పేరుతో సంక్షేమాన్ని అమలు చేశారని అన్నారు. చెప్పిన దానికంటే ఎక్కువ సంక్షేమం అభివృద్ధి ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు అందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మాచర్ల చిన్న ఏసోబు మాజీ చైర్మన్లు తురక కిషోర్, బోయ రఘురామిరెడ్డి, వైస్ చైర్మన్ పోలూరు నరసింహారావు వార్డు కౌన్సిలర్లు పోలా శ్రీనివాసరావు, రామిశెట్టి వెంకటేశ్వర్లు, మదర్ సాహెబ్ పార్టీ నాయకులు కామనబోయిన కోటయ్య, కరిముల్లా, జలీల్, సీలింగ్ భాష, అనంత రావమ్మా, కళ్యాణి తదితర పార్టీ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

## నాగులేరుపై చెక్ డ్యాం నిర్మించండి



దాచేపల్లి, మేజర్‌న్యూస్: దాచేపల్లి నగర పంచాయతీ పరిధిలో జీవనది నాగులేరు పైన బ్రిటిష్ కాలంలో నిర్మించిన చెక్ డ్యాం గత ప్రభుత్వ హయాంలో నీరు–మీరు–చెట్టు, పథకం కింద జరిపిన అక్రమ మట్టి తవ్వకాల వలన కొట్టుకు పోయింది దానివల్ల వచ్చిన నీరు వచ్చినట్లు క్రిందకి వెళ్ళిపోతుందని భూగర్భ జలాలు అడుగంటుతున్నాయని చెక్ డ్యామ్ నిర్మించి సాగునీరు–తాగునీటికి ఇబ్బంది లేకుండా చేయాలని ఇప్పటికే వర్షాభావ పరిస్థితుల్ల వల్ల మండలంలో చాలాచోట్ల భూగర్భ జలాలు ఇంకిపోయా యని నగర పంచాయతీ కమిషనర్‌కు 14 వార్డు కౌన్సిలర్ షరీఫ్ వినతి పత్రాన్ని అందించారు ఈ సందర్భంగా దాచేపల్లి నగర పంచాయతీ కమిషనర్ మాట్లాడుతూ మా అధికారులను పంపించి బడ్జెట్ వేయిస్తామని త్వరలో పనులు జరిగేటట్లు చూస్తామని హామీ ఇచ్చారు.

## జిల్లా వెయిట్ లిఫ్టింగ్ పోటీలలో ప్రథమ స్థానం సాధించిన రాకేష్ యాదవ్



మాచర్ల టౌన్, మేజర్ న్యూస్: ఉమ్మడి గుంటూరు జిల్లా వెయిట్ లిఫ్టింగ్ పోటీలో సెయింట్ ఆన్స్ స్కూల్ లో పదవ తరగతి చదువుతున్న రాచమంటి రాకేష్ రణధీర్ యాదవ్ ప్రథమ స్థానం సాధించాడు . ఆదివారం గుంటూరు జిల్లా తక్కెళ్ళపాడు గ్రామంలో జరిగిన జిల్లా వెయిట్ లిఫ్టింగ్ పోటీలలో 57 కేజీల , సబ్, జూనియర్, రెండు విభాగాలలో రాచమంటి రాకేశ్ రణధీర్ యాదవ్ ప్రథమ స్థానాలు సాధించాడు. ఈ సందర్భంగా సోమవారం పాఠశాల హెచ్ఎం సిస్టర్ రాయల్ మేరీ రాకేష్ రణధీర్ యాదవ్ ను ప్రత్యేకంగా అభినందించారు. రానున్న రోజుల్లో మరిన్ని పోటీల్లో పాల్గొని పథకాలు సాధించాలని కోరారు. పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు కుమార్ , పలువు ఉపాధ్యాయులు అభినందించారు.


# ఏపీఆర్ఎస్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి



చిలకలూరిపేట, మేజర్‌న్యూస్: మండలంలోని రాజాపేట గ్రామంలో ఉన్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ బాలుర గురుకుల పాఠశాలకు చెందిన 50 మంది విద్యార్థులు సోమవారం ఉదయం కలెక్టర్ శివ శంకర్‌ను కలిసేందుకు కాలినడకన కోటప్పకొండ మీదుగా బయలుదేరారు.. తమ సమస్యలను పరిష్కరించాలని స్పందన కార్యక్రమంలో తెలిపేందుకు పాఠశాల నుంచి కాలినడకన నరసరావుపేటకు వెళ్లే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో విషయం తెలుసుకున్న ఏఐఎస్ఎఫ్ నాయకులు మేకపోతుల నాగేశ్వరరావు, సిపిఐ నాయకులు బొంతా భగత్ సింగ్ అక్కడకు చేరుకొని అధికారులకు సమాచారం ఇచ్చారు. అనంతరం చిలకలూరిపేట తాసిల్దార్‌కే సుజాత, మండల అభివృద్ధి అధికారి ఎంపీడీవో, ఎంఈఓ కే లక్ష్మి లు కోటప్పకొండ కు వెళ్లే మార్గంలో నడుచుకుంటూ వెళుతున్న విద్యార్థులను ఆపి విద్యార్థుల ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకోవడం జరిగినది. విద్యార్థులు అధికారులతో మాట్లాడుతూ గత కొద్ది రోజులుగా తాము గురుకుల పాఠశాలలో తినడానికి తిండి, త్రాగటానికి నీరు లేక నరకం అనుభవిస్తున్నామని తెలిపారు. పాఠశాలకు చెందిన కాంట్రాక్ట్ పిఈటి బండ్ల అశోక్ సమస్యలను ప్రశ్నించిన విద్యార్థులను గోడ్డును బాదినట్టు బాదుతున్నాడని, అంతేకాకుండా బట్టలు మొత్తం విప్పి బూతులు తిడుతూ రక్తం వచ్చే విధంగా కొడుతూ నాకు రాజకీయ అండదండలు ఉన్నాయని గొంతు ఎత్తితే బెదిరించడం చేస్తున్నారని విద్యార్థులు తమ గోడును వెల్లబోసుకుంటూ కన్నీటి పర్యంతమయ్యారు. ప్రతిరోజు తమకు అన్నం సరిగా పెట్టడం లేదని పురుగులు కూడా వస్తున్నాయని ఆవేదన చేశారు. మమ్ములను సక్రమంగా చూసుకుంటున్న ప్రస్తుతం ఉన్న ప్రిన్సిపల్ను కక్ష పూరితంగా పాఠశాలలో ఐదుగురు గ్రూపులు కట్టి బాధ్యతాయుతంగా విధులు నిర్వహిస్తున్న వారిపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడు తున్నారని అన్నారు. కొంతమంది ఉపాధ్యాయులు పాఠాలు సరిగా బోధించకుండా తమ ఇళ్లకు తీసుకొని వెళ్లి పని చేయించుకుని అంతేకాకుండా తమపై లైంగిక వేధిం పులకు పాల్పడుతున్నారని విద్యార్థు లు ఆందోళన వ్యక్తం చేశారు. తమ పాఠశాలలో దాదాపు 300 మంది విద్యార్థులు ఉండగా తాము ప్రతినిత్యం అనేక సమస్యలు ఎదుర్కొంటూ చదువులు కొన సాగించాల్సిన పరిస్థితి వచ్చిందని అన్నారు. విద్యార్థులను అన్యాయంగా కొట్టి హింసిస్తున్న బండ్ల అశోకుని చిలకలూరి పేట రూరల్ ఎస్సై రాజేష్ అదుపులోకి తీసుకొని పోలీస్‌స్టేషన్ కు తరలించడం జరిగింది. పల్నాడు జిల్లా కలెక్టర్ విద్యార్థులను అధికారు లను కలెక్టర్ కార్యాలయా నికి వచ్చి సమస్యలను తెలియజేయవల సినదిగా ఆదేశించారు. జిల్లా కలెక్టర్ ఆఫీసుకు నలుగురు విద్యార్థులు, పాఠ శాల ప్రిన్సిపల్ ఉషారాణి , ఎంపిడివో వెళ్లినట్టు సమాచారం.

# 9 నుండి " వై ఏపీ నీడ్స్ జగన్" ప్రారంభం

- ముఖ్యమంత్రిగా జగనే ఎందుకు కావాలో ప్రజలకు వివరిద్దాం
- వైయస్సార్ సిపి సైన్యం సర్వ సన్నద్ధం కావాలి.
- రాష్ట్ర జల వనరుల శాఖ మాత్యులు అంబటి రాంబాబు





సత్తెనపల్లి రూరల్, మేజర్‌న్యూస్ : ప్రజాప్రతినిధులు, నాయకులు అందరూ గ్రామాలకు వెళ్లి గత నాలుగున్నరేళ్లుగా ప్రజలకు పారదర్శకంగా అందించిన సంక్షేమాభివృద్ధిని అవగాహన కల్పించి, ప్రజల మనసులను ఒప్పించి జగనే ఎందుకు కావాలో వారికి తెలియజెప్పడమే మన అందరి ప్రధాన బాధ్యతని రాష్ట్ర జలవనరుల శాఖామాత్యులు అంబటి రాంబాబు పేర్కొన్నారు. సోమవారం నియోజకవర్గ కార్యాలయంలో జరిగిన " వై ఏపీ నీడ్స్ జగన్ " సన్నాహక కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొనన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రతి మండలానికి ఒక నియోజకవర్గ స్థాయి నాయకుని ఏర్పాటు చేసి బాధ్యతగా తీసుకుంటున్నామన్నారు. 9వ తేదీన నియోజవర్గంలోని నాలుగు మండలాల్లో 4 గ్రామాలు, పట్టణంలో ఒక సచివాలయం పరిధిలో ఈ కార్యక్రమం ప్రారంభమవు తుందన్నారు. ఈ రాష్ట్రానికి జగనే ఎందుకు ముఖ్యమంత్రి కావాలో, ఆయన వస్తే సంక్షేమం ఎలా మళ్లీ కొనసాగిస్తాడో ప్రజలకు మనం తెలియజెప్పాల్సిన అవసరం ఉందన్నారు. ఇప్పటికే ప్రజల్లో జగన్ పట్ల స్పష్టమైన అవగాహన, ఆదరణ ఉందని దాన్ని మనం చైతన్యం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు . క్షేత్రస్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు ఏ పార్టీకి లేని సైన్యం మనకు ఉందన్నారు వాలంటీర్లు, గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు, మండల నాయకులు ప్రజాప్రతినిధులు అందరూ సమిష్టిగా ప్రజల వద్దకు వెళ్లి ఈ కార్యక్రమానికి దిగ్విజయం చేయాల్సిన అవసరం ఉందన్నారు. నవంబర్ 9వ తేదీ నుంచి ప్రకటించిన షెడ్యూల్ వారీగా కార్యక్రమం జరుగుతోందన్నారు. ప్రతి సచివాలయంలో జరిగే ఈ కార్యక్రమానికి ఆ రోజు సాయంత్రం ఎంపిక చేసిన సచివాలయానికి మండల స్థాయి నాయకులందరూ వెళ్లి అప్పటికే అక్కడ మండల స్థాయి అధికారులు సచివాలయ సిబ్బంది వాలంటీర్లు ఏర్పాటు చేసిన సంక్షేమ అభివృద్ధి బోర్డులను ఆవిష్కరించి ప్రదర్శించి లబ్ధిదారులకు వివరిస్తామన్నారు అనంతరం వైఎస్ఆర్సిపి నాయకులు ఆధ్వర్యంలో స్థానికులతో మమేకమవడం భోజనాలు రాత్రి బస ఉంటుందన్నారు మరుసటి రోజు ఉదయం సచివాలయ పరిధిలో ఎంపిక చేసిన ప్రాంతంలో వైఎస్ఆర్సిపి జండా ఆవిష్కరణ అనంతరం మండల స్థాయి నాయకులు స్థానికులతో కలిసి ఇంటింటికి వెళ్లి పార్టీ అందించే సమాచారాన్ని తెలియజెప్పడం ఉంటుందన్నారు .ఇప్పటినుంచే రానున్న ఎన్నికలకు సైన్యం సర్వసిద్ధంగా ఉండాలని ఈ కార్యక్రమాన్ని మీకు అవగాహన కల్పిం చేందుకు ఈ సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సోషల్ మీడియా సభ్యు లది ఇందులో కీలకమైన పాత్ర అన్నారు. వాస్తవాలనే తెలియ చెప్పాలని వక్రీకరించాల్సిన అవసరం లేదన్నారు. ఈ సమావేశం లో మున్సిపల్ నాయకులు చల్లంచర్ల సాంబ శివరావు,గుంటూరు మిర్చి యార్డ్ చైర్మన్ నిమ్మకాయల రాజనారాయణ , వైఎస్ఆర్సిపి పట్టణ రూరల్ అధ్యక్షులు సహారా మౌలాలి, రాయపాటి పురుషోత్తమ రావు, పక్కాల సూరి బాబు, పల్నాడు జిల్లా వైద్య విభాగం కన్వీనర్ డాక్టర్ గజ్జల నాగభూషణ రెడ్డి ,రైతు సలహా మండలి సభ్యులు కళ్ల విజయభాస్కర్ రెడ్డి, వాణిజ్య విభాగం అధ్యక్షులు అచ్యుత శివప్ర సాద్, వైస్ చైర్మన్ కోటేశ్వరావు నాయక్, చిలకా జైపాల్, జెసిఎస్ మండల ఇన్చార్జులు స్వాతి, బొంతు వెంకటరామిరెడ్డి, సచివాలయ కన్వీనర్లు, సోషల్ మీడియా బాధ్యులు తదితరులున్నారు.



## ఘనంగా నా మట్టి - నా దేశం

వినుకొండ, మేజర్‌న్యూస్: పట్టణం లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల లో నెహ్రూ యువ కేంద్రం గుంటూరు వారి సహకారం తో నేచురల్ హెల్త్ కేర్ సొసైటీ ఆధ్వర్యంలో "నా మట్టి - నా దేశం "కార్యక్రమం విజయవంతంగా జరిగింది. కార్యక్రమం లో భాగంగా మేరీ మిట్టి మేర దేశ్ లో భాగంగా అమృత కలశ యాత్ర నిర్వహించడం జరిగింది. నెహ్రూ యువ కేంద్ర సంఘటన్, కేంద్ర ప్రభుత్వ యువజన వ్యవహారాల క్రీడా మంత్రిత్వ శాఖ ఆదేశాల ప్రకారం పంచ్ ప్రాణ ప్రతిజ్ఞ ను నిర్వహించి ,వివిధ ప్రాంతాల నుండి మట్టి ని సేకరించి ఢిల్లీ లో ఉన్న కర్తవ్య పత్ లో నిర్వహించబోయే కార్యక్రమంలో ఈ నెల చివరి వారం లో సేకరించిన మట్టిని సమర్పించటం జరుగుతుందని నేచురల్ హెల్త్ కేర్ సొసైటీ సీఈఓ యన్. భగవాన్ దాస్ తెలిపారు. ఈ కార్యక్రమం లో భాగంగా ముఖ్య అతిది గా విచ్చేసిన ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ టి. ప్రభాకర్ రావు మాట్లాడుతూ కన్న తల్లిని, మాతృ భూమిని మరువకూడదన్నారు. స్వతంత్ర సమర యోధుల త్యాగాలు చీర్మరణీయం అన్నారు,మన దేశాన్ని కాపాడుతున్న సైనికుల త్యాగాలు కూడా మరువలేనివి అని అన్నారు. అనంతరం విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేఇంచారు. అనంతరం అమృత కలశ నినాదాలు చేస్తూ ర్యాలీ జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు సుబ్బారెడ్డి , షేక్. కరీముల్లా, అధ్యాపకులు మరియు విద్యార్థిని విద్యార్థులు, ఎన్ హెచ్ సి ఎస్ స్టాఫ్ వి హనుమా నాయక్ పాల్గొన్నారు.

# రక్తికడుతున్న "బొర్రా" రాజకీయం





సత్తెనపల్లి,మేజర్‌న్యూస్: ప్రజా సమస్యలు తెలుసుకోవడం పేరిట రాజకీయ నేతలు సహజంగా పాదయాత్రలు చేస్తుంటారు.ప్రజల్లో తమ పార్టీ మైలేజ్ పెంచుకోవటానికి ఈ యాత్రలు ఎంతగానో ఉపయోగపడతాయని భావిస్తారు. అలాంటి ఆలోచనో లేక మరో కారణమో తెలియదు కానీ జనసేన నేత బొర్రా వెంకట అప్పారావు జనసేన టిడిపి సంకీర్ణ ప్రభుత్వ సంకల్ప యాత్రకు శ్రీకారం చుట్టారు.గర్నెపుడి ఆంజనేయ స్వామి గుడి నుండి చేజర్ల కపోతేశ్వర స్వామి ఆలయం వరకు పాదయాత్ర చేపట్టారు. దీనికి పోలీసులు అనుమతి ఇవ్వపోవడం, పోలీసులు బొర్రాను అడ్డుకోవటం, ప్రచార రథాన్ని స్వాధీనం చేసుకోవడం రాజకీయంగా చర్చకు దారితీసింది.పోలీసుల తీరుపై, మంత్రి అంబటి రాంబాబుపై జనసేన పార్టీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.యాత్రకు అనుమతి ఇచ్చే వరకు ఊరుకునేది లేదని నియోజక వర్గ కార్యాలయం వద్ద రిలే నిరాహారదీక్షలకు దిగారు.దీంతో బొర్రా చుట్టూ ప్రస్తుతం రాజకీయం జరుగుతుంది. దీక్షల ద్వారా ఉపయోగం జరుగుతుందా..? యాత్రకు అనుమతి వస్తుందా..? బొర్రా యాత్ర చేస్తే ప్రజల్లో ఆదరణ పెరుగుతుందా..? యాత్ర విజవంతంగా పూర్తి చేస్తారా..? అనే ప్రశ్నలు ఆసక్తిని కలిగిస్తున్నాయి.

### మంత్రి అంబటిపై ఘాటు విమర్శలు

పాదయాత్రను అడ్డుకోవటం కోసం మంత్రి అంబటి రాంబాబు పోలీసులతో కుట్ర చేస్తున్నారని, గాజు గ్లాసు గుండెల్లో గుచ్చుకుంటుందన్న భయంతోనే ఇలాంటి చర్యలకు పూనుకున్నారని బొర్రా ఘాటు విమర్శలు గుప్పించారు. నాలుగు రోజుల నుంచి దీక్ష చేస్తున్నా మంత్రి అంబటికి దున్నపోతు మీద వాన పడ్డట్టు కూడా లేదని దుయ్యబట్టారు.పవన్ కళ్యాణ్ ను తిట్టడమే వృత్తిగా పెట్టుకున్నారని,రేపు ఓట్లు కోసం గ్రామాల్లోకి వస్తే ప్రజలు ప్రశ్నిస్తారు అని బొర్రా మండిపడ్డారు. యాత్రకు అనుమతి వచ్చే వరకు దీక్ష కొనసాగిస్తానని స్పష్టం చేస్తున్నారు.

### బొర్రా వ్యూహాత్మక రాజకీయం

బొర్రా పాదయాత్రకు పూనుకోవడం,పోలీసులు దాన్ని అడ్డుకోవటం,వెంటనే రిలే నిరాహార దీక్షతో ఇటు మీడియాని అటు ప్రతిపక్షపార్టీలను తన వైపు తిప్పుకుని వ్యూహాత్మక రాజకీయాన్ని నడిపారు. మొన్నటి వరకు నియోజకవర్గంలో జనసేన అంతంత మాత్రంగానే ఉందన్న ప్రచారాన్ని తిప్పికొట్టి ఒకపక్క పార్టీకి మరోపక్క తనకు మైలేజ్ పెంచుకునే ప్రయత్నం చేశారు.ఇది సొంత పార్టీ నేతలకు కూడా గిట్టడం లేదనే వాదనలు వినిపిస్తున్నాయి.బొర్రా దూకుడుగా ఉండటం, వరుసగా పార్టీ కార్యక్రమాలను నిర్వహించడం, నిత్యం ప్రజల్లో తిరగటం,పార్టీకి ఆదరణ పెరిగేలా చేయటం కొందరికి కంటగింపుగా మారిందని బొర్రా వర్గం ఆరోపిస్తోంది. అధినేత పవన్ ఆదేశాల మేరకే బొర్రా నడుచుకుం టున్నారని, మెగా కుటుంబానికి బొర్రా విధేయుడని చెప్తున్నా రు.ఏది ఏమైనా మిగిలిన నేతల కంటే కొంచెం భిన్నంగా వెళ్తూ బొర్రా అప్పారావు రాజకీయంగా మరింత ఫోకస్ అవుతున్నారని చెప్పవచ్చు. ఇక ఈ నిరాహార దీక్ష ఎన్ని రోజులు సాగుతుంది..? యాత్రకు అనుమతి వస్తుందా..రాదా..? అన్నది తేలాల్సిఉంది.

# టిడ్కో గృహాలవద్ద పోలీసు స్టేషన్ ఏర్పాటు చేయాలి: నవతరం పార్టీ విజ్ఞప్తి



చిలకలూరిపేట, మేజర్‌న్యూస్: పట్టణ ప్రాంత ప్రజలు నివసించేందుకు ఏపీ టిడ్కో హౌసింగ్ వద్ద పోలీసు స్టేషన్ గానీ ఔట్ పోస్ట్ ఏర్పాటు చేయాలని నవతరం పార్టీ అధ్యక్షులు రావు సుబ్రహ్మణ్యం విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు గుంటూరు రేంజ్ ఐజీజి పాలరాజుకు గుంటూరు కార్యాలయంలో సోమవారం నవతరంపార్టీ జాతీయ అధ్యక్షుడు రావుసుబ్రహ్మణ్యం నేరుగా కలసి వినతిపత్రం సమర్పించారు. చిలకలూరిపేట టిడ్కో హౌసింగ్ వద్ద పోలీస్ భద్రత, ఔట్ పోస్ట్ ఆవశ్యకతను ఐజికి రావుసుబ్రహ్మణ్యం వివరించారు. ఐజీ పాలరాజు సానుకూలంగా స్పందించారు. పరిశీలించి తగుచర్యలు తీసుకుంటామన్నారు. దాదాపు 5 నుండి 7 వేల కుటుంబాలు నివసించేం దుకు అపార్టుమెంట్లు నిర్మించినారని, అయితే చిలకలూరిపేట పట్టణానికి దూరంగా మంచినీటి చెరువు రోడ్డులో ఈ గృహ సముదాయాలు ఉండటం వలన, సరైన మౌలిక వసతులు కల్పించటంలో చిలకలూరిపేట పురపాలకసంఘం, టిడ్కో అధికారులు విఫలమయ్యారన్నారు. పూర్తిస్థాయిలో నివాస గృహాలలో లబ్ధిదారులు చేరలేదని, ప్రస్తుతం అక్కడ సుమారుగా పదిహేను వందల కుటుంబాలు చేరినట్లు అంచనా ఉందన్నారు. పూర్తి స్థాయిలో లబ్ధిదారులు చేరితే అక్కడ నివసించేవారి సంఖ్య ఇరవై వేల మందికి చేరుకుంటుందని పట్టణానికి దూరంగా ఉండటం వలన అక్కడ హత్యలు, అసాంఘిక కార్యక్రమాలు జరుగుచున్నాయని పేర్కొన్నారు. ఇటీవల ముంతాజ్ అనే మహిళా అక్కడ దారుణంగా హత్యకు గురి అయ్యింది అని గుంటూరు రేంజ్ ఐజీజి పాలరాజుకి ఇచ్చిన వినతిపత్రం లో వివరించారు.అక్కడ వున్న ఇళ్లకు ఎవరు వస్తున్నారో ఎవరు పోతున్నారో తెలియని పరిస్థితి నెలకొనివుందని, అక్కడ పూర్తిస్థాయి లో నివాసితుల వివరాలు సేకరించి వివరాలు తెలుసుకోవాలని, వారి అందరి పూర్తి వివరాలు నమోదు చేసుకుని రికార్డులు మెయింటేన్ చేయాలనీ, తరచుగా కార్భన్ సెర్చ్ నిర్వహించాలని, మొత్తం ప్రాంతాన్ని సీసీ కెమెరాలతో పర్యవేక్షించాలని నవతరం పార్టీ నుండి కోరుచున్నామన్నారు. అక్కడ ప్రత్యేకంగా పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేసి నేరాలు జరక్కుండా చూడాలని నవతరం పార్టీనుండి డిమాండ్ చేయుచున్నామన్నారు. ప్రత్యేక పోలీసు స్టేషన్ ఏర్పాటు చేసే సమయంలోగా కనీసం పోలీసు అవుట్ పోస్ట్ అయినా తక్షణమే ఏర్పాటు చేసేలా, ఇరవై నాలుగు గంటలు పర్యేక్షణ ఉండేలా చూడాలని వినతిపత్రం లో పేర్కొన్నారు. పల్నాడు జిల్లా ఎస్పీ ,నరసరావుపేట డీఎస్పీ ,చిలకలూరిపేట పట్టణ సిఐ లకు తగు ఆదేశాలు ఇవ్వాలని కోరామన్నారు. తీసుకు న్న చర్య లు వివరిస్తూ మరల ప్రత్యుత్తరం ద్వారా తెలియజేయాలని గుంటూరు రేంజ్ ఐజీకి రావు సుబ్రహ్మణ్యం వినతిపత్రం అందజేశారు.

# ప్రాతూరులో పేదల ఇల్లు తొలగింపు

## ప్రత్యామ్నాయం చూపకుండా ఇల్లు తొలగించడం అన్యాయం
## దొంతి రెడ్డి వెంకటరెడ్డి, సిపిఎం తాడేపల్లి మండల కార్యదర్శి



తాడేపల్లి మేజర్ న్యూస్ : ప్రత్యామ్నాయం చూపించ ్కుండా, పేదల ఇల్లు తొలగించడం అన్యాయమని సిపిఎం తాడేపల్లి మండల కార్యదర్శి దొంతి రెడ్డి వెంకటరెడ్డి అన్నారు. సోమవారం ఎం టి ఎం సీ పరిధిలోని ప్రాతూరు గ్రామంలో మంగళగిరి తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు గ్రామంలోని ప్రధాన రహదారి వెంట ఉన్న ఆరు ఇళ్లను తొలగించేందుకు పూనుకున్నారు. పేదల ఇళ్లకు ఉన్న విద్యుత్ కనెక్షన్లను కట్ చేశారు. సమాచారం తెలుసుకున్న సిపిఎం తాడేపల్లి మండల కార్యదర్శి ప్రాతూరు గ్రామంలోని ప్రధాన రహదారి వెంట ఉన్న పేదల ను కలసి వివరాలను అడిగి తెలుసుకున్నారు. గత 30 సంవత్సరాలుగా, ఉండేందుకు ఇళ్ల స్థలం లేని తాము, ఇక్కడే నివాసం ఏర్పరచుకొని ఉంటున్నామని వెంకట రెడ్డికి తెలిపారు. ఉన్న ఫలానా ఇల్లు ఖాళీ చేసి, బయటకు వెళ్లి, అద్దెలు చెల్లించే పరిస్థితి తమకు లేదని వాపోయారు. ఈ సందర్భంగా అక్కడికి విచ్చేసిన టౌన్ ప్లానింగ్ అధికారి డి రమేష్ బాబు మాట్లాడుతూ ఇల్లు లేని నిరుపేదలు ఇంటి స్థలం కావాలంటే, గ్రామ సచివాలయంలో అధికారులను కలిసి, ఇంటి స్థలం కోసం అర్జీ పెట్టుకోవాలన్నారు. రోడ్డు వెంట స్థలాలను ఆక్రమించుకొని ఇల్లు నిర్మించరాదని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా సిపిఎం తాడేపల్లి మండల కార్యదర్శి వెంకటరెడ్డి మాట్లాడుతూ రోడ్లు వెడల్పు చేసేందుకు, అభివృద్ధి చేసేందుకు సిపిఎం పార్టీ వ్యతిరేకం కాదని అన్నారు. ప్రజా ప్రయోజనాల రీత్యా రోడ్లు అభివృద్ధి చేసేటప్పుడు ఇల్లు కోల్పోతున్న పేదలకు ప్రత్యామ్నాయం చూపించి, బాధితులకు గృహ నిర్మాణ పథకం కింద ఇల్లు నిర్మించి, అప్పుడు పేదల ఇళ్లను తొలగించాలి కానీ, ఉన్న ఫలంగా ఇల్లు తొలగించడం అన్యాయమని ఆయన అన్నారు. జగనన్న నవరత్నాలలో భాగంగా, లబ్ధిదారులైన పేదలకు ఇవ్వాల్సిన ఇంటి స్థలాల విషయం కోర్టులో ఉందని, ప్రస్తుతం పేదల ఉంటున్న ఇళ్లను కూలిస్తే, పేదలు ఎక్కడికి పోయి నివాసం ఉంటారని అధికారులను ఆయన ప్రశ్నించారు. పేదల ఇళ్లను తొలగించడం ఆపి, ప్రత్యామ్నాయ%శీ% చూపించాలని అధికారులను ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పాతూరు గ్రామ శాఖ కార్యదర్శి దోకిపర్తి రాజేంద్ర బాబు, టిడిపి తెలుగు యువత నాయకులు సంకురు నాని తదితరులు పాల్గొన్నారు.

# ఆర్కే భవిష్యత్తులో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు : ఎంఎస్ రాజు






మంగళగిరి మేజర్ న్యూస్ : టీడీపీ జాతీయ అధ్య క్షుడు, మాజీ సీఎం చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా టీడీపీ రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎంఎస్ రాజు అనంతపురం నుంచి ప్రారంభించిన ప్రజాస్వామ్య పరిరక్షణ సైకిల్ యాత్ర సోమవారం మంగళగిరి నియోజకవర్గం లోకి ప్రవేశించింది. ఈ సందర్భంగా చినకాకాని ఎన్నారై జంక్షన్ వద్ద నియోజకవర్గ టీడీపీ సమన్వయకర్త నందం అబద్దయ్య ఆధ్వర్యంలో ఎస్సీ సెల్ నాయకులతోపాటు, టీడీపీ నాయకులు ఘన స్వాగతం పలికారు. ఎన్నారై జంక్షన్ నుంచి అంబేద్కర్ కూడలి, లక్ష్మీనరసింహాస్వామి దేవాలయం, మిద్దిసెంటర్, రాజీవ్ సెంటర్, ద్వారకానగర్, ఆత్మకూరు బైపాస్ మీదుగా టీడీపీ కేంద్ర కార్యాల యం వరకు సైకిల్ యాత్ర కొనసాగింది. మంగళగిరి బస్టాండ్ సెంటర్‌లో బాబు జగ్జీవన్ రామ్, అంబేద్కర్ విగ్రహాలకు ఎం.ఎస్ రాజు, టీడీపీ నేతలు పూలదం డలు వేసి నివాళులర్పించారు. ఎంఎస్ రాజుకు మద్దతుగా సైకిల్ యాత్రలో పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు, ఎస్సీ సెల్ నాయకులు పాల్గొన్నారు. టీడీపీ కేంద్ర కార్యాలయం వరకు సైకిళు ్ళ తొక్కుతూ ఎంఎస్ రాజుకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎంఎస్ రాజు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడుపై అక్రమ కేసును నిరసిస్తూ అనంతపురం అంబేద్కర్ విగ్రహాం నుంచి మంగళగిరి అంబేద్కర్ విగ్రహాం వరకు 616 కి.మీ మేర సైకిల్ యాత్ర చేసిన చేసినట్లు తెలిపారు. అనంతపురం నుంచి ప్రశాంతంగా యాత్ర సాగగా మంగళగిరిలోకి రాగానే పోలీసులు ఫోన్లు చేసి కేవలం సైకిల్ యాత్ర మాత్రమే చేయాలని మంగ ళగిరి నాయకులు ఏవరు యాత్రలో పాల్గొనకూ డదని చెప్పడంతో మంగళగిరికి ఏమైనా కొత్త రాజ్యంగం ఉందా అని పోలీసులను ప్రశ్నించినట్లు చెప్పారు. స్థానిక ఎమ్మెల్యే ఆర్కే నియోజకవర్గంలో ఉన్న సహజ వనరులను మొత్తం దోచుకుంటు న్నారని ఆరోపించారు. భారతదేశంలో మొట్టమొ దటి సారిగా దళితులపై అట్రాసిటీ కేసు పెట్టిన దుర్మార్గుడు ఆర్కే అని ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసుల అండతో ఆర్కే సీఎం ఇంటి చుట్టూ ఉన్న 370 దళితుల ఇళ్ళను రాత్రికి రాత్రే కూలగొట్టి దళితులను రోడ్డున పడేశారన్నారు. చంద్రబాబు నాయుడు, దళితులపై పెట్టిన ప్రతి అక్రమ కేసుల కు ఆర్కే భవిష్యత్తులో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. ఎస్సీ, ఎస్సీ, మైనార్టీలను ఇబ్బందులకు గురి చేస్తున్న ఆళ్ళ రామకృష్ణారెడ్డిని రాజకీయ సమాధి చేయాలన్నారు. నాలుగున్నరేళు ్లగా దళితులపై హత్యలు, దాడులు, అత్యాచారాలు, అక్రమ కేసులు పెరిగిపోయాయన్నారు. ఎస్సీ, ఎస్టీలపై నిరంతరం దాడులతో దేశంలో నెంబర్-1 స్థానంలో ఉందన్నారు. దళితులకు టీడీపీ ప్రభుత్వం అమలు చేసిన 27 సంక్షేమ పథకాలను సైకో జగన్ ప్రభుత్వం రద్దు చేసిందన్నారు. వైసిపి ఎమ్మెల్సీ అనంతబాబు డ్రైవర్ సుబ్రమణ్యంని హత్య చేసి డెడ్ బాడీని డోర్ డెలివరీ చేస్తే జగన్ అతన్ని వెనకేసుకుస్తున్నారన్నారు. దళితులపై దాడులు ఆగాలంటే వైసీపీ ప్రభుత్వాన్ని సాగనంపాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పోతినెని శ్రీనివాసరావు, దామార్ల రాజు, తోట పార్థ సారధి, మల్లవరపు వెంకట్, కనికళ్ళ చిరంజీవి, ఎస్సీ, ఎస్టీ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 8 నుంచి ఎస్ఆర్ఎంలో. యాంటీబయాటిక్స్పై అంతర్జాతీయ సదస్సు

మంగళగిరి మేజర్ న్యూస్: ఏపీ ఎస్ఆర్ఎం యూని వర్సిటీలో ఈ నెల 8,9 తేదీల్లో యాంటిబయాటిక్స్ భవిష్యత్తుపై అంతర్జాతీయ సదస్సు జరుగనుంది. రెండు రోజుల పాటు జరిగే ఈ సదస్సులో ఆరు దేశాలకు చెందిన సుమారు 40 ప్రఖ్యాత శాస్త్రవే త్తలు, ప్రొఫెసర్లు పాల్గొంటున్నారు. ఎస్ఆర్ఎం యూనివర్సిటీ బయోలాజికల్ సైన్స్ విభాగం ఆధ్వర్యంలో హైబ్రీడ్ మోడ్లో జరిగే ఈ సదస్సును ఎస్ఆర్ఎం యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య మనోజ్ కుమార్ అరోరా ప్రారంభించనున్నారు. ఈ సదస్సు నిర్వహణకు డీబీటీ వెల్కమ్ ట్రస్ట్ ఆర్థిక సహకారాన్ని అందిస్తోంది. రోగ నిరోధకత, యాం టిబయోటిక్స్ భవిష్యత్తు వంటి కీలక అంశాలపై శాస్త్రవేత్తలు సదస్సులో సమగ్రంగా చర్చించను



న్నారు. రోగ కారకాల మూలంగా ఎదురవుతున్న సవాళ్లను పరిష్కరించడానికి దోహద పడే కీలక నిర్ణయాలు, ఆలోచనలను పరస్పరం చర్చించునే దిశగా సదస్సును నిర్వహించనున్నట్లు సదస్సు కన్వీనర్లు ప్రొఫెసర్ జయశీలన్ మురుగయ్యన్, డాక్టర్ సుదర్శన్ గోవిందరాజన్లు పేర్కొన్నారు. భారత్తో పాటు జర్మనీ, నెదర్లాండ్స్, బంగ్లాదేశ్, యూకే దేశాలకు చెందిన శాస్త్రవేత్తలు హాజరవుతున్న ఈ సదస్సులో యాంటిబయాటిక్స్ భవిష్య త్తుపై తమ అనుభవాలను పంచుకోను న్నారు. ఈ సందర్భంగా శాస్త్రీయ పద్దతిలో వర్క్షాప్లు, బృంద చర్చలు ఏర్పాటు చేస్తున్నామనీ, యూకే ఇన్నో వేట్, ఏఎంఆర్ ఇన్సైట్స్ (నెదర్లాండ్స్), గ్లోబల్ ఏఎంఆర్ హబ్ (జర్మనీ)లతో పాటు దేశంలోని వివిధ యూనివర్సిటీలు, పరిశోధనా సంస్థల నుంచి 200 మంది విద్యార్థులు హాజరవుతున్నారని కన్వీనర్లు పేర్కొన్నారు.

# గ్రామపంచాయతీ కార్మికులకు కనీస వేతనం ఇవ్వాలి



పెదకాకాని మేజర్ న్యూస్ : గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలపై స్థానిక సిఐటియు కార్యాలయం వద్ద ఏపీ గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు దీవి నరసింహారావు అధ్యక్షతన పంచాయతీ కార్మికుల సమావేశం జరిగింది ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి నన్నపనేని శివాజీ మాట్లాడుతూ గ్రామ పంచాయతీలలో పనిచేస్తున్న గ్రీన్ అంబాసిడర్లకు 6000 రూపాయలు ఇస్తున్నారని కుటుంబ పోషణకు ఏమాత్రం సరిపోవని పెరిగిన ధరలకు అనుకూలంగా కనీస వేతనం ఇవ్వాలని నిత్యవసర వస్తువులు ధరలు విపరీతంగా పెరిగాయని పెరిగిన ధరలకు అనుకూలంగా జీతాలు ఇవ్వాలని సబ్బులు నూనె యూనిఫామ్ మాస్కులు ఇవ్వాలని పెండింగ్ జీతాలు వెంటనే చెల్లించాలని పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు గ్రామపంచాయతీలలో అడ్మినిస్ట్రేషన్ సరిగ్గా లేదని పెదకాకాని వెనిగండ్ల తక్కెళ్ళపాడు ఉప్పలపాడు పంచాయతీలలో కార్యదర్శిలు లేరని మూడు పంచాయితీలకు కలిపి ఒక ఇన్ చార్జీ మాత్రమె ఉన్నారని సమస్యలు చెప్పటానికి వెళితే అధికారులు అందుబాటులో ఉండటం లేదని అన్నారు కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

# తప్పుడు కేసులు నిరసిస్తూ రైతు సంఘం ఆధ్వర్యంలో ఎఫ్ ఐ ఆర్ కాపీలు దగ్ధం

తాడేపల్లి మేజర్ న్యూస్ : యజమాని ప్రబీర్ పురకాయస్థ పై పెట్టిన ఎఫ్ఐ ఆర్లో.. కిసాన్ మోర్చాను చేర్చుతూ తప్పుడు ఆరోపణలను చేసినందుకు నిరసన గా మంగళవారం రైతు సంఘం ఆధ్వర్యంలో ఎఫ్ఐఆర్ కాపీలను ఉండవల్లి సెంటర్లో దగ్ధం చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు జొన్న శివశంకర్, వెంకట్ రెడ్డి, ఎం శ్రీనివాసరెడ్డి, ఈశ్వర్ రెడ్డి, దుర్గారావు, వెంకటేశ్వరరావు వి వెంకటేశ్వరరావు, బక్కిరెడ్డి, పల్లె కృష్ణ, సౌరిభక్తులు, కరుణ, బాబురావు, వెంకటయ్య, గోపి, దశరథ పాల్గొన్నారు.

# అవకాశాలు కల్పిస్తే మట్టిలోంచి మాణిక్యాలు వస్తాయిల - డాక్టర్ మంగాదేవి



ఢిల్లీ పబ్లిక్ స్కూల్ నిర్వహించిన పోటీలలో గెలుపొందిన చౌడవరం బాల కుటీర విద్యార్థులు

గుంటూరు కల్చరల్, మేజర్ న్యూస్: అవకాశాలు కల్పిస్తే మట్టిలోంచి మాణిక్యాలు వెలువడి వెలుగులు విరజిమ్ముతాయని బాలకుటీర్, చేతన వ్యవస్థాపకురాలు డాక్టర్ మంగాదేవి అన్నారు. శ్రీవెంకటేశ్వర బాలుకుటీర్, చేతన, చౌడవరం విద్యార్థులు "ఢిల్లీ పబ్లిక్ స్కూల్" నిర్వహించిన కాంపిటీనికా - 2023లో పాల్గొని చిత్రలేఖనం, స్పెల్ బి, వాద్య సంగీతం, క్రీడల్లో బహుమతులు సాధించి,తమ సత్తా చాటారు. ఈ సందర్భంగా నిర్వహించిన అభినందన సభలో బాలకుటీర్, చేతన వ్యవస్థాపకురాలు డాక్టర్ ఎన్ మంగాదేవి మాట్లాడుతూ, 21 గ్రామాల నుంచి చేతన లోని పాఠశాలలకు హాజరువుతున్న విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి అవసరమైన అన్ని సదుపాయాలు బాలకుటీర్ కల్పిస్తోందని, ఈరోజు విద్యార్థులు ఆ అవకాశాలు అందిపుచ్చుకొని, తమ ప్రతిభను నిరూపించుకోవడం పట్ల ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఇలాగే భవిష్యత్తులో ఈ విజయ పరంపరను కొనసాగిస్తూ ప్రతి ఒక్క విద్యార్థి జీవితం లో అన్నిరంగాల్లో విజయకేతనం ఎగరవేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బాలకుటీర్ సిపివో దుర్గారఘురామ్, చేతన కార్యనిర్వాహకురాలు మరుద్వతి , ప్రిన్సిపల్స్ యం.డి.నస్రీన్, లక్ష్మీ ప్రసన్న, మల్లికార్జునరావు, వెంకటేశ్వరరావు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కరపత్రాలు పంపిణీ చేస్తున్న సిపిఎం పార్టీ కార్యకర్తలు



దుగ్గిరాల, మేజర్ న్యూస్ : దుగ్గిరాల మండలం రేవేంద్రపాడు. గ్రామంలో ప్రజా రక్షణ బేరి కార్యక్రమంలో భాగంగా నవంబర్ 15న విజయవాడలో జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని సోమవారం కరపత్రాలు పంపిణీ చేసి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ దుగ్గిరాల మండల కార్యదర్శి జెట్టి బాలరాజు మాట్లాడుతూ బిజెపి అధికారంలోకి వచ్చిన తదుపరి ప్రజలపై పెనుబారాలు వేస్తూ మత విద్వేషాలను రెచ్చగొడుతూ ప్రభుత్వ సంస్థలను ప్రైవేటుపరం చేస్తూ ప్రజా ధనాన్ని కార్పొరేట్లకు ధారాదత్తంచేస్తున్నారని విమర్శించారు. రాబోయే ఎన్నికల్లో బిజెపిని ఓడించాలని లౌకిక ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎం. శ్రీనివాసరావు, ఎస్.కె. వలి, సిహెచ్ శ్రీను, ఎం. శ్రీను, రాజు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి మైనార్టీ మోర్చా కోస్తాంధ్ర జోన్ ఇన్చార్జిగా షేక్ రఫీ



గుంటూరు కల్చరల్, మేజర్ న్యూస్: భారతీయ జనతాపార్టీ మైనారిటీ మోర్చా కోస్తాంధ్ర జోన్ ఇంచార్జిగా షేక్ రఫీని నియమిస్తూ సోమవారం మైనార్టీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు షేక్ బాజి నియామక ఉత్తర్వులు అందజేశారు. ఈసందర్భంగా షేక్ రఫీ మాట్లాడుతూ భారత ప్రధాని నరేంద్రమోది పాలనలో కేంద్ర ప్రభుత్వం ఎస్సీ,ఎస్టీ ,బీసీ ,మైనారిటీలకు పలు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నారన్నారు.వాటిని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లి పార్టీ బలోపేతానికి తాను కృషి చేస్తానని రఫీ తెలిపారు. రాబోయే ఎన్నికలలో పార్టీని గెలుపు దిశగా ముందుకు తీసుకొని వెళ్తానని తెలిపారు.తనపై నమ్మకముంచి కోస్తాంధ్ర జోన్ ఇన్చార్జిగా నియమించిన రాష్ట్ర అధ్యక్షులు షేక్ బాజీకు ధన్యవాదాలు తెలిపారు బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి,జిల్లా అధ్యక్షులు వనమా నరేంద్ర కుమార్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.కోస్తాంధ్ర జోన్ ఇన్చార్జిగా నియమితులైన షేక్ రఫీని రాష్ట్ర మైనార్టీ మోర్చా ఉపాధ్యక్షులు షేక్ అబ్దుల్ ఖుద్దుస్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు షేక్ గౌస్ పిరా, మైనారిటీ మోర్చా సోషల్ మీడియా రాష్ట్ర కో కన్వీనర్ షేక్ బాషా, మైనారిటీ నాయకులు షేక్ సాంబశివరావు, డేవిడ్ రాజు, అఖిల్, గోపి తదితరులు అభినందించారు.

## స్పందన ఫిర్యాదులను పరిష్కరించాలి



గుంటూరు క్రైం, మేజర్ న్యూస్: జిల్లా పోలీస్ కార్యాలయంలో నమోదైన స్పందన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని ఏఎస్పీలు సుప్రజా, శ్రీనివాసరావులు కోరారు. సౌత్ కోస్టల్ జోన్ %ఁ% గుంటూరు రేంజ్ ఐజి పాలరాజు ఆదేశాల మేరకు, సోమవారం స్పందన కార్యక్రమాన్ని పోలీస్ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించారు. జిల్లా అడ్మిన్ అడిషనల్ ఎస్పీ సుప్రజ, క్రైమ్ అదనపు ఎస్పీ శ్రీనివాసరావు, మరియు లా అండ్ ఆర్డర్ అడిషనల్ ఎస్పీ శ్రీనివాసరావులు కార్యక్రమాన్ని నిర్వహించినారు. స్పందన కార్యక్రమంలో గుంటూరు జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల యస్ హెచ్ లు, మరియు ఎస్పైలు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు. స్పందన కార్యక్రమంలో కుటుంబ కలహాలు, భూ వివాదాలు, భార్య భర్తల గొడవలు, మోసానికి సంబంధించినవి మరియు సివిల్ కేసుల విషయం సంబంధించిన ఫిర్యాదులు ఉన్నాయి. కార్యక్రమంలో సియస్ డి ఎస్ పి ప్రకాష్ బాబు, యస్ .సి యస్ టి సెల్ డి ఎస్పి విజయ్ శేఖర్, డిఎస్పి బాలసుందర్, ఇతర ముఖ్య అధికారులు పాల్గొన్నారు.

## ఇచ్చిన మాటకు కట్టుబడి అన్ని వాగ్దానాలు నెరవేర్చిన ఏకైక ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి



తాడికొండ మేజర్ న్యూస్ : ఇచ్చిన మాటకు కట్టుబడి అన్ని వాగ్దానాలు నెరవేర్చిన ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన మాటకు కట్టుబడి అన్ని వాగ్దానాలు నెరవేర్చిన ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని తాడికొండ నియోజకవర్గ సమన్వయకర్త కత్తెర సురేష్ కుమార్ అన్నారు ప్రజాసంకల్పయాత్ర నిర్వహించి ఆరు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా తాడికొండ నియోజకవర్గ ప్రధాన కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు పాదయాత్రలో ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చటమే కాకుండా ఇవ్వని వాగ్దానాలు కూడా అమలు చేశారని తెలియజేశారు పేద బడుగు బలహీన వర్గాలకే కాకుండా అగ్రవర్ణ పేదలకు కూడా ఆయన మేలు చేసినట్లు వివరిం చారు ప్రతి కుటుంబానికి నాలుగు న్నర సంవత్సరాల పాలనలో అన్ని విధాలుగా లబ్ధిని చేకూర్చారని వెల్లడించారు ఎవరికైతే లబ్ధి చేకూరలేదో వారిని గుర్తించటానికి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్ర మం ద్వారా తెలుసుకొని జగనన్న సురక్ష కార్యక్రమంలో వాటిని అమలు చేశారని చెప్పారు అదేవిధంగా ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలనే లక్ష్యంతో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారని దీని ద్వారా ఉచితంగా మందులు పంపిణీ చేసి పరీక్షలు నిర్వహించారని చెప్పారు దేశం రాష్ట్ర వైపు చూస్తుందన్నారు దేశంలో ఎక్కడ కూడా ఇటువంటి కార్యక్రమాలు అమలు జరగ లేదని వెల్లడించారు నాలుగున్నర ఏళ్లలో సంక్షేమం కోసం రెండు లక్షల 34 వేల కోట్లను బటన్ నొక్కి ప్రజల ఖాతాలో జమ చేశారని తెలియజేశారు చంద్రబాబు నాయుడు తన 14 ఏళ్ల పాలనలో ప్రజలను ఓటు బ్యాంకుగా వాడుకున్నారని తెలిపారు ఈ 14 సంవత్సరాలలో లక్షలాది కోట్లు ఏం చేశాడని ప్రశ్నించారు తప్పు చేసినందువల్లే చంద్రబాబు జైలుకు వెళ్లాల్సిన పరిస్థితి వచ్చింది అన్నారు అనారోగ్య కారణాన్ని సాకుగా చూపి కండిషన్ బెయిల్ పై వచ్చారన్నారు రానున్న రోజుల్లో ముఖ్యమంత్రిగా మరల జగన్ మోహన్ రెడ్డిని గెలిపించుకుంటే రాష్ట్రంలో సంక్షేమ అభివృద్ధి వెల్లి విరుస్తుందన్నారు ఆయనను గెలిపించుకో వాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు ఈ సందర్భంగా కేకును కట్ చేసి పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు కార్యక్రమంలో ఎంపీపీ సహేలన గ్రిస్ నాలుగు మండలాల పార్టీ అధ్యక్షులు బోర్ర వెంకటేశ్వర్ రెడ్డి మార్పుల శివరామిరెడ్డి కొప్పుల శేషగిరి తాళ్లూరి వంశీకృష్ణ ఇంకా నియోజకవ ర్గంలోని వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## జగనన్న ఆరోగ్య సురక్షతో ప్రజలకు మేలు:మున్సిపల్ కమిషనర్ జశ్వంతరావు



తెనాలి,మేజర్ న్యూస్ : జగనన్న ఆరోగ్య సురక్షతో ప్రజలక ఆరోగ్యానికి మేలు చేస్తుందని తెనాలి పురపాలక సంఘ కమిషనర్ మేడికొండ జశ్వంతరావు అన్నారు.స్థానిక మూడవ పట్టణ పోలీస్ స్టేషన్ ప్రక్కన గల 39వ సచివాలయం ఆవరణలో జగనన్నఆరోగ్య సురక్ష కార్యక్రమం సోమవారం నిర్వహించారు.ఈ శిబిరంలో డాక్టర్ వి.మహిత, డాక్టర్ వి.దేవికా వాణి,డాక్టర్ బాబు రావు, డాక్టర్ సాయి వెంకటేష్, డాక్టర్ అశోక్ చక్రవర్తి,డాక్టర్ వేణుగోపాల్,డాక్టర్ సాయి ప్రతిమ పాల్గొనగా, జనరల్ ఓపి 117 మంది, సైకియా ట్రిక్ ఓపి మంది, సర్జరీస్ ఓపి 71 మంది, ఫిజీషియన్ఓపి 52 మంది, పీడియాట్రిక్స్ ఓపి 9 మంది, ఆఫ్తోమెట్రీషియన్ ఓపి 69 మందిని పరీక్షలు చేశారు. ఈ కార్యక్రమాన్ని పద్మావతి పరిశీలించారు. అనంతరం క్షయ వ్యాధిగ్రస్తులకు పోషకాహార విలువలు కలిగిన ఆహార పదార్థాలను స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియ వారి సౌజన్యంతో మున్సిపల్ కమిషనర్ మేడికొండ జశ్వంతరావు చేతుల మీదుగా పంపిణీ చేశారు.ఈ కార్యక్ర మంలో డిపిఎమ్ఓ జంగంశ్యామ్, అసిస్టెంట్ మలేరియా అధికారి చిరసాని ప్రభాకరరెడ్డి, యుయల్బి ఆరోగ్య విస్తరణాధికారి అందెబాలచం ద్రమౌళి, సబ్ యూనిట్ అధికారి కంఠఉమాకాంత్, సూపర్వై జర్ బండారు మల్లేశ్వరరావు, నాగమల్లేశ్వ రరావు, హెల్త్ అసిస్టెంట్ నవీద్, భాషీద్, టీబి సూపర్వైజర్ పల్లికొండ రవికుమార్, హెల్త్ విజిటర్ ఎన్.లక్ష్మి, వెంకటేశ్వరమ్మ,దాసరి విజయకు మారి, దాసరి సత్యం, ఏఎన్ఎంరాణి, ఆషా కార్యకర్త మునావత్ లీలావతిభాయ్, సుజాత భాయ్ఆ రోగ్యసిబ్బంది పాల్గొన్నారు.

## పాల ఉత్పత్తిలో పశువు ఆరోగ్యం ఎంతో ముఖ్యమైనది : డాక్టర్ ఆర్. అపర్ణ



దుగ్గిరాల, మేజర్ న్యూస్ : పాల ఉత్పత్తిలో పశువు ఆరోగ్యం ఎంతో ముఖ్యమైనదని పశువైద్యశాల పశు వైద్యులు డాక్టర్ ఆర్ అపర్ణ అన్నారు. సోమవారం పశువైద్యశాలలో పాడి రైతుల తో మాట్లాడుతూ పరిశుభ్రమైన పాల ఉత్పత్తిలో పశువు ఆరోగ్యం ముఖ్యమైనది కాబట్టి పశువుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని పలు సూచనలు తెలియజేశారు .ఆరోగ్యవంతమైన పశువు నుండి పితికిన పాలు స్వచ్ఛంగా ఉంటాయని పరిశుభ్రమైన పాలు ఎక్కువ కాలం చెడిపోకుండా ఉంటాయని వైద్యులు అపర్ణ తెలిపారు .పరిశుభ్రమైన పాల నుండి తయారైన వెన్న నెయ్యి మొదలైన పదార్థాలు మంచి రుచి వాసన కలిగి ఎక్కువ కాలం నిలువ ఉంటాయన్నారు. పశువు ఆరోగ్య. స్థితి, పశు శాలల శుభ్రత, పాలు పితికే మనిషి శుభ్రత, పాలు తీసే మరియు నిల్వవించే పాత్రల శుభ్రత పై శ్రద్ధ వహించాలని వైద్యులు ఆర్ అపర్ణ తెలిపారు. పశువు ఆరోగ్య స్థితి గతులు పై మాట్లాడుతూ పరిశుభ్రమైన పాల ఉత్పత్తిలో పశు ఆరోగ్యం ముఖ్యమైనది కావున పశువులు ఆరోగ్యం పట్ల తగు శ్రద్ధ తీసుకోవాలని తెలియజేశారు. అంటువ్యాధులతో బాధపడే పశువులను పశు వైద్యుల సలహా మేరకు వేర్ చేయాల. న్నారు. పశువు శరీర భాగాలైన కడుపు, డొక్కలు, పొదుగు పాలు పితికే ముందు శుభ్రంగా కడిగి పొడి గుడ్డతో తుడవాలని వైద్యులు అపర్ణ తెలిపారు. డొక్కలకు పొదుపుకు మధ్య ఉండే వెంట్రుకలను ఎక్కువ పెరగకుండా నిర్ణీత సమయంలో కత్తిరించాలని తెలిపారు. పొదుగును పొడి గుడ్డతో బాగా తుడవాలని తెలియజేశారు .శుభ్రతపై మాట్లాడుతూ పశు శాలలను ఎత్తైన నీరు నిలువని చోట నిర్మించాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు .పాలలో బూజు ఏర్పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, పశుశాలలో వెలుతురు చేసి దోమలను ఈగలను నిర్మూలించాలని తెలిపారు. అవసరాన్ని బట్టి అప్పుడప్పుడు. క్రిమి సంహారక మందులను పిచికారి చేసి దోమలను ఈగలను నిర్మూలించాలని తెలిపారు .పాలు తీసే ముందు దుమ్ములేకుండా కొద్దిగా నీళ్లు చల్లాలని తెలిపారు .అదే విధంగా పాలు పితికే మనిషి శుభ్రత కూడా ఎంతో ముఖ్యమైనదని తెలిపారు .పాలు పితికే మనిషి ఆరోగ్యంగా ఉండాలని అంటువ్యాధులు చర్మవ్యాధులతో బాధపడే వారిని పాలు. తీసేందుకు కేటాయించరాదని అన్నారు .పాలు తీసే వ్యక్తి చేతులకు. గోళ్లను. పెరగకుండా ఎప్పటికప్పుడు గోళ్లను కత్తిరించాలని, పాలు తీసే ముందు చేతులను శుభ్రంగా కడుగుకొని శుభ్రమైన పొడి గుడ్డతో తుడుచుకోవాలని, పాలు పితికే మనిషి బట్టలు కూడా శుభ్రంగా ఉండాలని పాడి రైతులకు సూచించారు. పాలు తీసే పాల పాత్రలు శుభ్రత పై వివరిస్తూ పాలు తీసే పాత్రలను శుభ్రంగా ఉంచుకోవాలని పాత్రలు చొట్టలపడి, తుప్పు పట్టి జిడ్డుగా ఉండరాద ని డాక్టర్ ఆర్ అపర్ణఅన్నారు .పాత్రలను మొదట. కు ళాయి నీటితో కానీ భావినీటితో గాని కడిగి తదుపరి గోరువెచ్చని చోడతో శుభ్రపరిచి వేడి నీటిలో ముంచి ఆరనివ్వాలి అని తెలిపారు .తదుపరి క్లోరిన్ ద్రావణంతో శుభ్రపరచాలని నీటి తడి క్లోరిన్ తడి ఆరే వరకు శుభ్రమైన స్థలంలో బోర్లించి పెట్టాలని రైతులకు తెలియపరిచారు. పశువులను పాత్రను శుభ్రం చేయడానికి మంచినీటినే వాడాలని పరిశుభ్రమైన నీరు ఇవ్వాలన్నారు. పాలు పితికే ముందు పశువులకు ఉల్లి వెల్లుల్లి లాంటి పెట్టరాదని తీసిన పాలను శుభ్రమైన గుడ్డతో ,వడబోయాలని తెలిపారు .పాలపాత్రను ఎప్పుడు మూచి ఉంచాలని వీలైనంతవరకు ఒకే మనిషి పాలు పితకాల ని అపర్ణ తెలిపారు. పాలు త్వర త్వరగా పితకాలని, కొద్ది సమయంలో పాలు తీయగలిగితే పది నుండి 12% ఎక్కువ పాలు వస్తాయని పాలు తీసేటప్పుడు పశువుని బెదర.నీ యరాదని పాలను రొమ్ము గిలినట్లు కాకుండా మొత్తం పిడికిలితో లాగినట్లుగా పితకాలని అన్నారు .పాల పాత్రలో నీరు లేకుండా తగు జాగ్రత్త వహించి పాలు పితకాలని. తెలిపారు. ఏది ఏమైనా పరశుభ్రమైన పాల ఉత్పత్తిలో పసుపు ఆరోగ్యం ముఖ్యమైనది కావున పాడి రైతులు ఎంతో. మే లుకువ తో ఉండాలని దుగ్గిరాల పశువైద్యశాల వైద్యులు డాక్టర్ ఆర్. అపర్ణ తెలియపరిచారు.

APPSC, TSPSC
గ్రూప్ 1, 2

# భారతదేశంలో శాస్త్ర సాంకేతిక రంగాలు

• స్వాతంత్ర్యం వచ్చిన పిదప మనదేశంలో శాస్త్ర సాంకేతిక రంగాలను అభివృద్ధి చెందించుట కొరకు భారత ప్రభుత్వం పాలసీలను ప్రకటించి అమలు పరచినది. సాధారణంగా శాస్త్ర సాంకేతిక పాలసీలను భారత ప్రధానమంత్రి ప్రకటిస్తాడు.

**భారతదేశంలో శాస్త్రసాంకేతిక పాలసీలు :**

**1) సైన్స్ పాలసీ రిజల్యూషన్ - 1958 :**

• స్వాతంత్ర్యం అనంతరం ప్రధాని జనహర్‌లాల్ నెహ్రూ గారి మొదటి ప్రసంగంలో ప్రస్తావించిన వైజ్ఞానిక అంశాలు మరియు నెహ్రూ గారి ఆలోచనలకు అనుగుణంగా రూపొందించినదే ఈ సైన్స్ పాలసీ రిజల్యూషన్ 1958. ఈ విధానం ద్వారా భారతదేశంలో శాస్త్రీయ దృక్పదానికి పునాదులు వేసారు.

• 1958వ సం.లో భారత సైన్స్ విధానంను ప్రకటించి పరిశోధన చేయుట కొరకు స్త్రీ, పురుషులలో ఉండే శాస్త్ర సాంకేతిక రంగాలు నైపుణ్యాన్ని గుర్తించి వాటిని ప్రోత్సహించుట కొరకు ప్రభుత్వం ప్రయత్నించినది. మనదేశంలో వైజ్ఞానిక రంగం వలన కలుగు లాభాలను దేశంలోని ప్రజలందరికీ అందుబాటులోకి తెచ్చినది.

• దేశ ప్రజలలో శాస్త్రీయ దృక్పధాన్ని, చైతన్యాన్ని కలిగించడానికి శాస్త్రీయ విద్యావ్యాప్తికి కృషిచేసి ప్రోత్సహించాలని నిర్ణయించింది.

**2) సైన్స్ పాలసీ రిజల్యూషన్ - 1983 :**

• 1983వసం.లో దేశసాంకేతిక విధానంను (టెక్నాలజీ పాలసీ)ను ప్రకటించి శాస్త్ర సాంకేతిక రంగాలలో పోటీతత్వంను, స్వశక్తిని ప్రోత్సహించడం మరియు గ్రామీణ పరిశ్రమల అభివృద్ధిని చేయుటకు ప్రయత్నించినది.

• దేశ సమగ్రాభివృద్ధికి స్వదేశీ పరిజ్ఞానం ఒక్కటే సరిపోదని గుర్తించారు. అందువల్ల స్వదేశీ సాంకేతిక పరిజ్ఞానాన్ని అభివృద్ధి చేసుకోవటంతో పాటుగా అవసరమైన రంగాలలో విదేశీ టెక్నాలజీని కూడా దిగుమతి చేసుకొని వినియోగించుకునేలా ఈ 1983 విధానాన్ని రూపొందించారు.

**3) సైన్స్ పాలసీ రిజల్యూషన్ - 1993 :**

• 1991లో నూతన పారిశ్రామిక విధానానికి అనుగుణంగా దేశీయ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఆధునీకరించేందుకు రూపొందించబడినదే టెక్నాలజీ పాలసీ స్టేట్మెంట్ 1993. ఈ విధాన తీర్మానంలో పరిశోధన మరియు ఇంజనీరింగ్ రంగాలకు అధిక ప్రాధాన్యతను ఇచ్చారు.

• 1993వ సం.లో కొత్త టెక్నాలజీ పాలసీని ప్రవేశపెట్టి శాస్త్ర సాంకేతిక రంగాలలో మానవ వనరుల నైపుణ్యాన్ని పెంచడం, ప్రభుత్వానికి, ప్రయోగ శాలలకు, విశ్వవిద్యాలయాలకు మరియు పరిశ్రమలకు మధ్య సత్సంబంధాలను పెంపొందించడం.

**4) సైన్స్ పాలసీ రిజల్యూషన్ - 2003 :**

• 2003 జనవరి 3వ తేదీనాడు జాతీయ శాస్త్ర సాంకేతిక పాలసీని ప్రకటించారు. ఇందులో భాగంగా శాస్త్ర సాంకేతిక రంగాల పరిశోధనకు అధిక నిధులను కేటాయించడం, మేధోసంపత్తి హక్కుల పరిరక్షణ, మేథావుల వలసను అరికట్టడం, మరియు దేశ అభివృద్ధికి ఈ రంగంను విస్తృతస్థాయిలో ఉపయోగించుకోవలెనని ప్రభుత్వం భావించినది.

**5) సైన్స్ పాలసీ రిజల్యూషన్ - 2013 :**

• 2013 జనవరి నెలలో భారత ప్రభుత్వం నూతన సైన్స్, టెక్నాలజీ మరియు ఇన్నోవేషన్ విధానాన్ని ప్రకటించినది. ఇందులో భాగంగా సమాజంలోని అన్ని వర్గాల ప్రజలకు శాస్త్రీయ దృక్పథంను కలిగించడము, పరిశోధనలను వేగవంతం చేయడం మరియు కొన్ని ఎంపిక చేసిన రంగాలలో 2020 సం. నాటికి మనదేశంను గ్లోబల్ లీడర్‌గా ఎదగాలని ప్రభుత్వం నిర్ణయించినది.

• 100వ జాతీయ సైన్స్ కాంగ్రెస్ సదస్సులో ఈ తీర్మానాన్ని ప్రతిపాదించారు

**6) సైన్స్, టెక్నాలజీ పాలసీ-2020 :**

కోవిడ్ 19 విస్తృతంగా ప్రబలుతున్న వేళ ఈ పాలసీని ప్రకటించారు. దీని ఉద్దేశ్యం భారతదేశం ఎటువంటి క్లిష్ట పరిస్థితులనైనా ఎదుర్కోవాలంటే అది కేవలం సైన్స్ & టెక్నాలజీ రంగంతోనే సాధ్యం అని బలంగా నమ్మారు.

• ప్రపంచంలోని టెక్నాలజీ రంగంలో ముందున్నటువంటి మూడు దేశాలలో భారత్ ఒకటిగా ఉండాలి.

• ప్రైవేటు భాగస్వామ్యంను కల్పించడం, సాంకేతిక విద్యలో మహిళల భాగస్వామ్యం పెంపొందించడం, స్త్రీ-పురుష సమానత్వం సాధించడం, పరిశోధన పత్రాలు అన్నీ ఒకే వేదికలో ఉంచి అందుబాటులో తేవడం.

• భారతదేశంలో జరిగే ఆవిష్కరణల ద్వారా ద్వారా ఆత్మ నిర్భర్ భారత్‌ను సాధించడం.

స్వాతంత్ర్య కాలంలో అరకొర సౌకర్యాలతో వైజ్ఞానిక రంగ ప్రస్థానం ప్రారంభించిన భారత్ నేడు ప్రపంచ దేశాల అవసరాలు తీర్చే డైనమిక్ దేశంగా ఎదిగింది



## సైన్స్ & టెక్నాలజీ

**శాస్త్ర సాంకేతిక అవస్థాపన :**

• భారతదేశంలోని శాస్త్ర, సాంకేతిక అవస్థాపనను క్రింది భాగాలుగా విభజించవచ్చును.

• కేంద్రప్రభుత్వం, రాష్ట్రప్రభుత్వం, ప్రభుత్వరంగ పరిశ్రమలు, ప్రయివేటు రంగ పరిశ్రమలు,ఉన్నత స్థాయి విద్యా విభాగం, లాభాపేక్ష లేని సంస్థలు.

**మంత్రిత్వ శాఖల, విభాగాల ఆధీనంలోకి వచ్చే పరిశోధనా సంస్థలు :**

• **శాస్త్ర మరియు పారిశ్రామిక పరిశోధనా సంస్థ (సియన్ఐఆర్):** ఇది శాస్త్ర, సాంకేతిక శాఖ ఆధీనంలో ఉంటుంది.

• **భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) :** ఇది అంతరిక్ష శాఖ ఆధీనంలో ఉంది.

• **భారత వ్యవసాయ పరిశోధనా మండలి (ఐసిఏఆర్) :** ఇది వ్యవసాయ మంత్రిత్వశాఖ ఆధీనంలో ఉంది.

• **భారత వైద్య పరిశోధనా మండలి (ఐసిఎమ్ఆర్) :** ఇది ఆరోగ్య మంత్రిత్వ శాఖ ఆధీనంలో ఉంది.

**మనదేశంలో 4 జాతీయ సైన్స్ అకాడమీలు ఉన్నాయి.**

1. భారత జాతీయ సైన్స్ అకాడమీ (ఐఎన్‌యస్ఏ)
2. ఇండియన్ అకాడమీ ఆఫ్ సైన్సెస్, బెంగుళూరు.
3. జాతీయ సైన్స్ అకాడమీ (ఎన్ఎస్ఎ), అలహాబాదు
4. భారత సైన్స్ కాంగ్రెస్ అసోసియేషన్, కలకత్తా.

**భారత సైన్స్ కాంగ్రెస్ సమావేశాలు :**

• మొట్టమొదటిసారిగా 1914 జనవరి 15 నుండి 17 వరకు జాతీయ సైన్స్ కాంగ్రెస్ మహాసమావేశాలు కలకత్తాలోని కలకత్తా విశ్వవిద్యాలయంలో జరిగినది. ఇప్పటివరకు 2023 సం. నాటికి 108 సమావేశాలు జరిగాయి.

• మనదేశంలో శాస్త్ర సాంకేతిక రంగాల పరిశోధనను ప్రోత్సహించుట కొరకు ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 28వ తేదీని జాతీయ సైన్స్ దినోత్సవంగా మరియు మే 11తేదీని సాంకేతిక దినోత్సవంగా జరుపుకొనుచున్నాము.

• దేశంలోని విద్యార్థుల యందు శాస్త్ర పరిశోధనను ప్రోత్సహించుట కొరకు ఇన్‌స్పైర్ (ఇన్నోవేషన్ ఇన్ సైన్స్ పర్స్యూట్ ఫర్ ఇన్‌స్పైర్డ్ రీసర్చ్) అను ప్రోగ్రాంను భారత ప్రభుత్వం ప్రారంభించినది.

• దేశంలోని మహిళల యందు శాస్త్ర విజ్ఞానమును పెంపొందించుట కొరకు ఉమెన్ సైంటిస్ట్ స్కీమ్ అను ప్రోగ్రాంను ప్రభుత్వం ప్రారంభించినది. అటల్ ఇన్నోవేషన్ మిషన్ ను నీతి ఆయోగ్ ప్రారంభించినది. దీనికి కావలసిన నిధులను ఈ సంస్థ అందిస్తుంది.

**మనదేశంలో శాస్త్ర సాంకేతిక రంగాలయందు ఇవ్వబడు అత్యున్నతమైన పురస్కారములలో ముఖ్యమైనవి :**

ఎ. శాంతిస్వరూప్ బట్నాగర్ ప్రైజ్ ఫర్ సైన్స్ & టెక్నాలజీ
బి. బోర్లాగ్ అవార్డు
సి. డా. బి.సి. రాయ్ అవార్డు
డి. హమీబాబా అవార్డు
ఇ. విక్రమ్ సారాభాయి సైన్స్ & టెక్నాలజీ అవార్డు మొదలైనవి.

**భారత ప్రభుత్వ శాస్త్ర సాంకేతిక శాఖ వారు ప్రచురించు కొన్ని ముఖ్యమైన సైన్స్ & టెక్నాలజీ మ్యాగజైన్స్ :**

1. ఎలక్ట్రానిక్స్ ఫర్ యు
2. కెమికల్ ఇంజనీరింగ్ వరల్డ్
3. కెమికల్ ఇండస్ట్రీ డైజిస్ట్
4. సైన్స్ రిపోర్టర్
5. డౌన్ టు ఎర్త్
6. న్యూ సైంటిస్ట్
7. ఫార్మా బయో వరల్డ్
8. ఇండియన్ జర్నల్ ఆఫ్ బయో టెక్నాలజీ
9. ఇండియన్ జర్నల్ ఆఫ్ ఇంజనీరింగ్ & మెటీరియల్ సైన్స్
10. జర్నల్ ఆఫ్ ఫుడ్ సైన్స్ & టెక్నాలజీ
11. జర్నల్ ఆఫ్ మెడిసినల్ & ఆరోమేటిక్ ప్లాంట్ సైన్సెస్
12. ఇండియన్ జర్నల్ ఆఫ్ ఫైబర్ & టెక్స్టైల్ రీసర్చ్
13. ఇండియన్ జర్నల్ ఆఫ్ రేడియో & స్పేస్ ఫిజిక్స్
14. ఇండియన్ జర్నల్ ఆఫ్ ట్రెడిషినల్ నాలెడ్జ్
15. బయో స్పెక్ట్రమ్
16. సైన్స్ & కల్చర్
17. ఎనర్జీ ఫ్యూచర్
18. కరెంట్ సైన్స్
19. ఇండియన్ జర్నల్ ఫర్ ప్యూర్ & అప్లైడ్ ఫిజిక్స్
20. జర్నల్ ఆఫ్ సైంటిఫిక్ & ఇండస్ట్రియల్ రీసర్చ్

**అంతర్జాతీయ సైన్స్ దినోత్సవాలు :**

ఫిబ్రవరి 2 - ప్రపంచ చిత్తడి నేలల దినం
ఫిబ్రవరి 4 - ప్రపంచ కాన్సర్ దినం
ఫిబ్రవరి 28 - జాతీయ సైన్స్ డే
మార్చి 3 - వరల్డ్ వైల్డ్ లైఫ్ డే
మార్చి 20 - ప్రపంచ పిచ్చుకల దినం
మార్చి 21 - వరల్డ్ డౌన్ సిండ్రోం డే
మార్చి 22 - ప్రపంచ జల దినం
మార్చి 23 - ప్రపంచ వాతావరణ దినం
మార్చి 24 - ప్రపంచ క్షయదినం
ఏప్రిల్ 7 - ప్రపంచ ఆరోగ్య దినం
ఏప్రిల్ 11 - ప్రపంచ పార్కిన్సన్స్ డే
ఏప్రిల్ 17 - ప్రపంచ హిమోఫీలియా దినం
ఏప్రిల్ 22 - ప్రపంచ ధరిత్రి దినం
ఏప్రిల్ 24 - ప్రపంచ మలేరియా దినం
ఏప్రిల్ 25 - ప్రపంచ మలేరియా దినం
ఏప్రిల్ 26 - ప్రపంచ మేథోసంపత్తి దినం
మే మొదటి మంగళవారం - ప్రపంచ ఆస్తమా దినం
మే 17 - వరల్డ్ టెలీ కమ్యూనికేషన్స్ & ఇన్ఫర్మేషన్ డే
మే 22 - ప్రపంచ జీవవైవిధ్య దినం
మే 23 - వరల్ట్ టర్టల్ డే
మే 24 - ప్రపంచ స్కిజోఫ్రీనియా డే
మే 31 - వరల్డ్ టొబాకో డే
జూన్ 5 - ప్రపంచ పర్యావరణ దినం
జూన్ 8 - వరల్డ్ ఓషన్స్ డే
జూన్ 14 - వరల్డ్ బ్లడ్ డోనర్స్ డే
జూన్ 21 - ప్రపంచ జనాభా దినం
జులై 11 - ప్రపంచ జనాభా దినం
జులై 28 - వరల్డ్ హెపటైటిస్ డే
జులై 29 - ఇంటర్నేషనల్ టైగర్ డే
ఆగష్టు29 - ఇంటర్నేషనల్ డే ఎగనెస్ట్ న్యూక్లియర్ టెస్ట్
సెప్టెంబరు 16 - ప్రపంచ ఓజోన్ పరిరక్షణ దినం
సెప్టెంబరు 21 - ప్రపంచ అల్జీమర్స్ డే
సెప్టెంబరు 28 - ప్రపంచ రేబిస్ దినం
సెప్టెంబరు 29 - ప్రపంచ గుండె దినం
అక్టోబరు 1 - ప్రపంచ వెజిటేరియన్ డే
అక్టోబరు 2 - ప్రపంచ సెరిబ్రల్ పాల్సీ డే
అక్టోబరు 4 - వరల్డ్ ఆనిమల్ డే
అక్టోబరు 10 - వరల్డ్ మెంటల్ హెల్త్ డే
అక్టోబరు 13 - ఇంటర్నేషనల్ డే ఫర్ డిజాస్టర్ రిడక్షన్
అక్టోబరు 15 - గ్లోబల్ హాండ్ వాష్ డే
అక్టోబరు 16 - ప్రపంచ ఆహార దినం
అక్టోబరు 19 - వరల్డ్ వాసెక్టమి డే
అక్టోబరు 20 - వరల్డ్ ఆస్టియోపొరాసిస్ డే
అక్టోబరు 24 - వరల్డ్ డెవలప్మెంట్ ఇన్ఫర్మేషన్ డే
అక్టోబరు 29 - వరల్డ్ స్ట్రోక్ డే
నవంబరు 8 - ఇంటర్నేషనల్ డే ఫర్ రేడియాలజీ
నవంబరు 12 - ప్రపంచ నిమోనియా దినం
నవంబరు 14 - ప్రపంచ మధుమేహ దినం
డిసెంబరు 1
- వరల్డ్ ఎయిడ్స్ డే
డిసెంబరు 5
- వరల్డ్ సాయిల్ డే



Dr. P.Harish,
Director
Perfect Academy,
Hyderabad

# జగనన్న ఆరోగ్య సురక్షలో రిఫరల్ చేసిన వ్యాధులకు తక్షణమే వైద్యం అందించాలి

**– వైద్యాధికారులను ఆదేశించిన కలెక్టర్**



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులలో వైద్యులు రిఫర్ చేసిన వారికి పూర్తి స్థాయిలో ఆసుపత్రిలో వైద్యసేవలు అందించేలా వైద్యాధికారులు చర్యలు తీసుకోవాలని వైద్య ఆరోగ్య శాఖాధికారులను జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డి ఆదేశించారు. సోమవారం కలక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డి వైద్య ఆరోగ్య శాఖ , ఐసీడీఎస్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులలో కంటి శస్త్ర చికిత్సలకు రిఫర్ చేసిన వారికి రిఫరల్ ఆసుపత్రులలో శస్త్ర చికిత్సలు చేయడానికి ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. రోగులను వాహనాలల్లో ఆసుపత్రులకు తీసుకువెళ్లాలని, చికిత్స అనంతరం తిరిగి వారిని ఇంటి వద్దకు చేర్చాలని సూచించారు. డిసెంబర్ 15 నాటికి ఈ కార్యక్రమాలన్ని పూర్తి కావాలని ఆదేశించారు. జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులలోని వైద్యులు తదుపరి వైద్యసేవలు నిమిత్తం రిఫర్ చేసిన వారు జెఎఎస్ ప్రత్యేక సహాయ కేంద్రాలను సద్వినియోగం చేసుకొని పూర్తి స్థాయిలో మెరుగైన వైద్యసేవలు పొందవచ్చని జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. పౌష్టికాహారం లోపం, రక్తహీనత సమస్యలు ఉన్న వారిని గుర్తించి సంపూర్ణ పోషణ కిట్లను అందజేయలన్నారు. వారికి పౌష్టికాహారం అందుతున్నాదా, మందులు అందుతున్నాయా అన్న విషయాన్ని విలేజ్ క్లినిక్స్ ద్వారా పరిశీలన చేయాలన్నారు. బరువు , ఎత్తు తక్కువగా వున్న పది నుండి 19 సంవత్సరాల వయసు ఉన్న పిల్లలను గుర్తించి వారికి పౌష్టికాహారం అందించాలన్నారు. సుస్థిర ప్రగతి లక్ష్యాల సాధనలో జిల్లా ముందు వరుసలో వుండేందుకు ఈ లక్ష్యాలు ఉపయోగపడతాయన్నారు. ఈ విషయాలపై వైద్య ఆరోగ్య శాఖ, మహిళా, శిశుసంక్షేమశాఖ అధికారులు దృష్టి పెట్టాలన్నారు. మందులు, సంపూర్ణ పోషణం ప్లస్ ద్వారా తగిన ఆహారం అందించి జీరో ఎనీమిక్ కేసులు దిశగా ప్రయత్నించాల న్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో డియం అండ్ హెచ్ఓ డా. శ్రావణ బాబు, ఐసీడీఎస్ పీడీ ఉమా దేవి, డీఐపీఎం డా. చుక్కా రత్నమన్మోహన్ పాల్గొన్నా రు. డియంఅండ్ హెచ్ఓ డా. శ్రావణ బాబు మాట్లాడు తూ బీపీ పరీక్ష పరికరాలను వెయ్యి కొనుగోలు చేయడం జరిగిందని, ప్రతి పీహెచ్సీలో ఒకటి అదనంగా వుండేటట్లు చర్యలు తీసుకో వడం జరుగుతుం దని జిల్లా కలెక్టర్‌కు తెలిపారు. తల్లిబిడ్డ ఎక్స్ ప్రెస్ వాహనానికి కాల్స్ సరిగా రావడం లేదని, తల్లిబిడ్డ ఎక్స్ ప్రెస్ వాహనాల ద్వారా గర్భిణీ స్త్రీలను ఆసుపత్రులకు తీసుకు వచ్చేందుకు చర్యలు తీసుకోవడం జరుగు తుద న్నారు. ప్రతి పీహెచ్సీలలో ఐదు డెలివరీలు చేపట్టేలా, ప్రతి డెలివరీని ఆరోగ్యశ్రీ క్రింద చేపట్టడం జరుగుతుందన్నారు. హైరిస్క్ కేసులలో జాగ్రత్తలు చేపట్టి మరణాలు సంభవించకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కు తెలిపారు.

# మానసిక వికలాంగులను ఆదుకోవాలి



గుంటూరు, మేజర్ న్యూస్ :అ సమాజంలో అతి దుర్భర పరిస్థితులను ఎదుర్కొంటున్న మానసిక వికలాంగులకు సేవ చేయటమే మాధవసేవగా గుర్తించి గత రెండు దశాబ్దాలుగా సేవలందిస్తున్న కార్మెల్ సేవా సదన్ వ్యవస్థాపకులు జాక్ క్లా మకస్ అభినందనీయులని జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి కొనియాడారు. రోడ్డు పక్కన అనాధలుగా తిరుగుతున్న మానసిక వైకల్యం కలిగిన దాదాపు 200 మంది మహిళలకు పొన్నూరు పట్టణంలో గత రెండు దశాబ్దాల కాలంగా, 70 మంది మానసిక వికలాంగుల పురుషులకు గుంటూరు నగరంలోని గోరంట్ల వద్ద గల సర్వే నిలయం పక్కన 2000 చదరపు గజాలలో ఆశ్రమాన్ని నిర్మించి సేవలు అందిస్తున్నారని జనచై తన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లం రెడ్డి లక్ష్మణ రెడ్డి తెలిపారు. గుంటూరు నగరంలో ఉన్న దయార్ద్ర హృదయం గల దాతలు మానసిక వికలాంగుల ఆశ్రమాన్ని సందర్శించి పుట్టిన రోజులు, వివాహ రోజులు జరు పుకొని ఆదరించాలని ఈనెల ఆరవ తేదీ న జన చైతన్య వేదిక మరియు మానవత సంస్థల ఆధ్వ ర్యంలో గుంటూరులోని మానసిక వికలాంగుల ఆశ్రమాన్ని సందర్శించి ఆశ్రమ అభివృద్ధికి తోడ్పాటు అందించాలని సంకల్పించారు. జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వ ల్లంరెడ్డి లక్ష్మణ రెడ్డీ తో పాటు ప్రముఖ పారిశ్రామిక వేత్త,కమ్మ జనసేవా సమితి బాలికల హాస్టల్ చైర్మన్ సామినేని కోటేశ్వరరావు, ఆచార్య నాగార్జున యూనివర్సిటీ పూర్వ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎన్. రంగయ్య, రేట్ పెయిర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఓ.నారాయ ణరెడ్డి, మానవతా మాజీ సెక్రటరీ ఏనుగుల రమణబాబులతో కూడిన బృందం ఆశ్రమాన్ని సందర్శించి మానసిక వికలాంగుల పరిస్థితులను అర్థం చేసుకున్నారు. గుంటూరు నగరంలో ఉన్న దాతలను కలిసి ఈ ఆశ్రమానికి బోర్ వెల్ వేయించి నీటి సమస్యను పరిష్కరించాలని ఆశ్రమానికి చుట్టూ ప్రహరీ గోడను, మొక్కలను నాటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని భావించారు. ఈ సందర్భంగా కార్మిల్ సేవా సదన్ వ్యవస్థాపకులు జాక్ క్లామాకస్ మానసిక వికలాంగుల ఆశ్రమానికి తోడ్పాటు అందించడా నికి ముందుకు వచ్చిన దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ రాంబ్రహ్మం, ఎన్.గోపాలరావు, డి. శ్రీనివాస్,అనిల్ తదితరులు పాల్గొన్నారు.ఆశ్రమాన్ని అభివృద్ధి చేయాలని భావించే దాతలు 9949930670 మరియు 9848133792 నెంబర్లను సంప్రదించగలరు.

# రైతుల కోసం ఆరాటం...చివరి వరకూ పోరాటం

పొన్నూరు ప్రతినిధి మేజర్ న్యూస్ : భారతదేశంలోని రైతుల అభివృద్ధికి ఏం చేయాలో.. ఎలా చేయాలో.. నాకు తెలుసు... అదంతా చేయటానికి అధికారం గల పదవి నాకు కావాలి.. అంత పదవి నాకు రాదు.. అంతకు తక్కువ పదవి నాకు అవసరం లేదు".. సీనియర్ పార్లమెంటేరియన్ ఆచార్య ఎన్జీరంగా ఒకానొక సందర్భంలో చేసిన వ్యాఖ్యలివి. రైతుల పట్ల ఆయనకున్న అపారమైన అభిమానానికి ఇదొక తార్కాణం. తాను నమ్మిన సిద్ధాంతం కోసం చివరి వరకు పోరాటం చేసిన రైతు జన బాంధవుడు, ప్రపంచ రైతాంగ ఉద్యమ నేత, పద్మభూషణ్ అవార్డు ఆచార్య ఎన్.జీ.రంగా. రైతుల సంక్షేమానికి, వారి అభివృద్ధికి నిరంతరం శ్రమించిన రైతు నేత ఆయన. 5 దశాబ్దాలకు పైగా సుధీర్ఘకాలం సీనియర్ పార్లమెంటేరియన్ గా చరిత్ర సృష్టించారు ఆచార్య ఎన్.జి.రంగా..ఎన్ని ఆటంకాలు, అవరోధాలు ఎదురైనా ఎదురొడ్డి నిలబడి తన పోరాటాన్ని కొనసాగించారు. గుంటూరు జిల్లా నిడుబ్రోలులో 1900 సంవత్సరం ఈనెల 7వ తేదీన ఎన్జీ రంగా జన్మించారు. ఇంగ్లాండ్ ఆక్స్ఫర్డ్ యూనివర్సిటీలో ఆర్థిక, రాజకీయ, సాంఘిక శాస్త్రంలో పట్టభద్రత సాధించారు. విద్యార్థి దశలో కారల్ మార్క్స్ రచించిన దాస్




కాపిటల్‌పై అధ్యయనం చేశారు. 1927లో మద్రాసులోని పచ్చయప్ప కళాశాలలో ఆర్థిక శాస్త్ర ప్రధానాచార్యులుగా చేరారు. 1929లో జమీందారు రద్దు పై పోరాటం చేశారు. మహాత్మా గాంధీకి అత్యంత సన్నిహితుడిగా మెలుగుతూ స్వాతంత్ర్య సంగ్రామ పోరాటంలో ముందడుగు వేశారు. 1934లో జులై 11న రైతు ప్రతినిధిగా పార్లమెంటులో అడుగు పెట్టారు. 1991 వరకు పార్లమెంటు ఎగువ, దిగువ సభల్లో కొనసాగారు ఆచార్య ఎన్.జీ.రంగా. గుంటూరు, చిత్తూరు, శ్రీకాకుళం నుండి పార్లమెంటు సభ్యునిగా ఎన్నికయ్యారు. తన సొంత ఊరు నిడుబ్రోలులో రామినీడు రాజకీయ పాఠశాలను ఏర్పాటు చేశారు. ఈ విద్యా కేంద్రం ఎందరో రాజకీయ నాయకులను తీర్చిదిద్ది ఘనత దక్కించుకుంది. మాజీ ముఖ్యమంత్రి దివంగత కొణిజేటి రోశయ్య , సర్దార్ గౌతు లచ్చన్న , బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే దివంగత ముప్పలనేని శేషగిరిరావు వంటి నాయకులు సైతం ఈ పాఠశాలలో శిక్షణ పొందిన వారే. ఒక మహత్తరమైన ఆశయసాధన కోసం పనిచేసిన అరుదైన నాయకుల్లో ఆచార్య రంగా ఒకరని చెప్పడం అతిశయోక్తి కాదు. రైతుల సంక్షేమానికి పాటుపడని ప్రభుత్వాలు ఉన్నా ఒకటే లేకపోయినా ఒకటే అనే బలమైన సిద్ధాంతాన్ని నమ్మిన రైతు నేత రంగా. రైతులకు ఆయన చేసిన సేవలకు గుర్తుగా వ్యవసాయ విశ్వవిద్యాలయానికి ఆచార్య ఎన్.జీ.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం గా నామకరణం చేశారు. పొన్నూరులోని గోభూమిలో మంగళవారం ఆచార్య ఎన్జీరంగా, భారతీదేవి రంగా స్మృతి చిహ్నాలకు ఆచార్యం జిరంగా ట్రస్ట్ సభ్యులు, పట్టణ ప్రముఖులు, ప్రజా ప్రతినిధులు ఘనంగా నివాళులు అర్పించనున్నారు. పొన్నూరులో పెద్ద ఎత్తున సన్నాహాలు చేశారు.

# అట్టహాసంగా ప్రజాసంకల్పయాత్ర వేడుకలు



పొన్నూరు ప్రతినిధి మేజర్ న్యూస్ : ప్రజా సంకల్పయాత్రకు సోమవారంతో ఆరేళ్లు పూర్తి అయిన సందర్భంగా పొన్నూరు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శాసనసభ్యులు కిలారి రోశయ్య సూచనల మేరకు.. ఘనంగా కేక్ కటింగ్ చేశారు.సంకల్ప యాత్రకు నేటితో ఆరేళ్లు " సందర్భంగా సంఘీభావ వేడుకలు నిర్వహించారు. పలువురు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ.. విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టిన యాత్రలో జనం కష్టాలను స్వయంగా తెలుసుకున్న జననేత జగన్మోహన్ రెడ్డి అనిపేర్కొన్నారు.ఒక్కడిగా మొదలై వందలు,వేలు, లక్షలు.. కోట్ల గుండెల్ని తడుముకుంటూ జననేతగా ఎదిగిన ప్రజా సంకల్ప యాత్ర. నేటికీ ఆరేళ్లు అవుతుందని గుర్తు చేసుకుంటూ జై జగన్... జై కిలారి అనే నినాదాలతో ఆనందంగా కేక్ కటింగ్ చేసుకొని తమ ప్రియతమ నేత కిలారి వెంకట రోశయ్య ఆధ్వర్యంలో పొన్నూరు నియోజకవర్గ అభివృద్ధిని కొనసాగిస్తామని ప్రసంగాల్లో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ సలహా మండలి డైరెక్టర్ బొద్దులూరి రంగారావు , పొన్నూరు మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రుద్రపాటి ఆదిశేషులు, మండల జె సి ఎస్ కన్వీనర్ ,దండమూడి సర్పంచ్ భవనం వంశీ రెడ్డి,మోపర్తి ప్రమీల, గేరా సంజీవ్, దాసరి శివరామ కృష్ణ, రూరల్ గ్రామ సర్పంచులు జాలాది యానాదిరావు , కర్రి రమేష్ ,మిక్కిలి రామస్వామి, రూరల్ వెలిచెర్ల ప్రసాద్ , కందుల సుబ్బారావు , కిలారి శివప్రసాద్ , నాగిశెట్టి నరసింహ , పిల్లి మాణిక్యరావు , సిద్ధంశెట్టి వెంకటప్పయ్య ,అన్నవరపు వినోద్ , బోయిన శేషగిరిరావు, సర్పంచులు, ఎంపీటీసీలు తదితర నాయకులు పాల్గొన్నారు.

# 8న విద్యాసంస్థల బంద్




తెనాలి, మేజర్ న్యూస్ : ఈనెల 8నజరిగే రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థల బంద్ జయప్రదం చేయాలని కోరుతూ స్థానిక గంగానమ్మపేట నుండి లక్ష్మీ థియేటర్ సర్కిల్ వరకు విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా %ూ×ూఖీ% గుంటూరు జిల్లా అధ్యక్షుడు పాశం వెంకటేష్ మాట్లాడుతూ విశాఖ ఉక్కు పరిరక్షణ కార్మికుల కోసం మేము విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రవేటికరణకు వ్యతిరేకంగా సుమారుగా మూడు సంవత్సరాల నుంచి పోరాటం చేయడం జరిగిందని ఘ్నాధించుకున్న విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని కేంద్ర ప్రభుత్వం ప్రైవేటీకరణకు పూనుకోవడం. దానిని రాష్ట్ర ప్రభుత్వం అడ్డుకోకపోవడం అత్యంత దారుణం అన్నారు.అటువంటి ఫ్యాక్టరీని బిజెపి అధికారంలోకి వచ్చాక కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేసి ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించేందుకు చూస్తున్నారని మండిపడ్డారు.వశాఖ ఉక్కు పరిరక్షణ తోపాటు కడప లో నూతన ఉకుఫ్యాక్టరీ నెలకొల్పాలన్నారు. 8న జరిగే రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థ బందులో అందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఏఐఎస్ఎఫ్తెనాలి నియోజకవర్గ ఇన్చార్జ్ మద్దినేని కిరణ్ బాబు అన్నారు. తెనాలి నియోజవర్గంలో విద్యార్థులు కళాశాల యాజమాన్యాలు మేధావులు ప్రజలు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఏ ఐ ఎస్ ఎఫ్ మాజీ నాయకులు మద్దినేని కిరణ్ బాబు, ఏఐఎస్ఎఫ్ తెనాలి పట్టణ అధ్యక్ష కార్యదర్శులు గండు శివ చెన్నూరి సాయి, ఏ వై ఎఫ్ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు కుంభ రవితేజ, రాజేష్ బిళ్ళ , ఏఐఎస్ఎఫ్ నాయకులు కవేటి ఎస్వాంత్, అన్నం సాయి, చందు, గోపి విద్యార్థులు నాయకులు పాల్గొన్నారు.




# విద్య, ఉద్యోగ సమాచారం

**శ్రీహరికోటలో సైంటిస్టులు, ఇంజనీర్ పోస్టులు**

తిరుపతి జిల్లా శ్రీహరికోటలోని సతీష్ ధావన్ స్పేస్ సెంటర్,(షార్) కింద పేర్కొన్న పోస్టుల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతోంది.

మొత్తం ఖాళీలు- 10

పోస్టు: సైంటిస్ట్/ఇంజనీర్ 'ఎస్‌సి'

విభాగాలు: పాలిమర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్/రబ్బర్ టెక్నాలజీ, ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్/ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్, అగ్రికల్చర్(హార్టికల్చర్/ఫారెస్ట్రీ)

అర్హత: సంబంధిత విభాగంలో బీఈ, బీటెక్, ఎంఈ, ఎంటెక్, ఎమ్మెస్సీ ఉత్తీర్ణులై ఉండాలి.

దరఖాస్తు రుసుము: రూ.750. ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులు, మహిళా అభ్యర్థులకు, మాజీ సైనికులకు ఫీజు చెల్లింపు నుంచి మినహాయింపు ఉంటుంది.

ఎంపిక ప్రక్రియ: రాత పరీక్ష, ఇంటర్వ్యూ ఆధారంగా

ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్‌కు చివరి తేదీ: నవంబరు 3,2023

ఫీజు చెల్లింపునకు చివరి తేదీ: నవంబరు 4,2023

వెబ్‌సైట్: https://apps.shar.gov.in

**'ప్రగతి స్కాలర్‌షిప్ స్కీమ్'**

మహిళలను సాంకేతిక విద్యలో ప్రోత్సహించేందుకు ఉద్దేశించిన 'ప్రగతి స్కాలర్‌షిప్ స్కీమ్' నోటిఫికేషన్ వెలువడింది. 'ఆలిండియా కౌన్సిల్ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ (ఏఐసీటీఈ)' ఏటా దీనిని ఆఫర్ చేస్తోంది. ఈ స్కీమ్ ద్వారా డిప్లొమా, డిగ్రీ కేటగిరీల్లో అర్హులైన అమ్మాయిలకు ఆర్థిక సహకారం అందిస్తారు.

డిప్లొమా, డిగ్రీ కేటగిరీల్లో ఒక్కోదానికి 5,000 చొప్పున దేశవ్యాప్తంగా మొత్తం 10,000 స్కాలర్‌షిపలు అందుబాటులో ఉన్నాయి. వీటికి అదనంగా నిర్దేశిత కేంద్ర పాలిత ప్రాంతాలు, రాష్ట్రాల నుంచి దరఖాస్తు చేసుకొన్న విద్యార్థినులందరికీ స్కాలర్‌షిప్ సౌకర్యం కల్పిస్తారు.

* డిప్లొమా కేటగిరీలో ఆంధ్రప్రదేశ్‌కు 318, తెలంగాణకు 206 స్కాలర్‌షిప్‌లు కేటాయించారు.
* డిగ్రీ కేటగిరీలో ఆంధ్రప్రదేశ్‌కు 566, తెలంగాణకు 424 స్కాలర్‌షిపలు ప్రత్యేకించారు.

**అర్హత వివరాలు**

డిప్లొమా కేటగిరీకి అప్లయ్ చేసుకోవాలంటే గుర్తింపు పొందిన పాఠశాల నుంచి పదోతరగతి/తత్సమాన పరీక్ష ఉత్తీర్ణులై ఉండాలి. ఈ విద్యా సంవత్సరానికి టెక్నికల్ డిప్లొమా లెవెల్ కోర్సులో ప్రవేశం పొంది ఉండాలి. లేటరల్ ఎంట్రీ ద్వారా డిప్లొమా ద్వితీయ సంవత్సరంలో చేరినవారు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు.

డిగ్రీ కేటగిరీకి దరఖాస్తు చేసుకోవాలంటే గుర్తింపు పొందిన బోర్డు నుంచి ఇంటర్/పన్నెండోతరగతి/తత్సమాన పరీక్ష ఉత్తీర్ణులై ఉండాలి. ఏదేని టెక్నికల్ డిగ్రీ కోర్సులో ప్రవేశం పొంది ఉండాలి. లేటరల్ ఎంట్రీ ద్వారా రెండో సంవత్సరంలో ప్రవేశం పొందినవారు కూడా అర్హులే.

పదోతరగతి/ఇంటర్ పూర్తిచేసిన రెండేళ్లలోపు ఏఐసీటీఈ గుర్తింపు పొందిన సంస్థలో డిప్లొమా/డిగ్రీ ప్రవేశం పొంది ఉండాలి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి ఇతర మెరిట్ స్కాలర్‌షిప్స్ పొందుతున్నవారు, పీఎం ఎస్ఎస్ఎస్ స్కీం కింద చదువుకుంటున్నవారు, నాన్ టెక్నికల్ కోర్సుల్లో చేరినవారు, డ్యూయెల్ డిగ్రీ/పీజీ కోర్సుల్లో ప్రవేశం పొందినవారు, ఇతరత్రా స్టయిపెండ్/ఆదాయం పొందుతున్నవారు దరఖాస్తుకు అనర్హులు.

ఒక కుటుంబం నుంచి ఇద్దరు అమ్మాయిలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవచ్చు. కుటుంబ వార్షికాదాయం రూ.8లక్షలకు మించకూడదు. అకడమిక్ మెరిట్ ఆధారంగా ఎంపిక ప్రక్రియ నిర్వహిస్తారు.

**స్కాలర్‌షిప్:** టెక్నికల్ డిప్లొమా రెగ్యులర్ కోర్సులో చేరినవారికి మూడేళ్లు, లేటరల్ ఎంట్రీ అభ్యర్థులకు రెండేళ్లు, టెక్నికల్ డిగ్రీ రెగ్యులర్ కోర్సులో చేరినవారికి నాలుగేళ్లు, లేటరల్ ఎంట్రీ అభ్యర్థులకు మూడేళ్లపాటు స్కాలర్‌షిప్ అందిస్తారు. కాలేజ్ ఫీజు, కంప్యూటర్ కొనుగోలు, సాఫ్ట్‌వేర్, స్టేషనరీ, బుక్స్, ఎక్విప్‌మెంట్ తదితరాల నిమిత్తం ఏడాదికి రూ.50,000లు ఇస్తారు. డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్(డీబీటీ) విధానంలో నేరుగా అమ్మాయి బ్యాంక్ ఖాతాకు ఈ మొత్తాన్ని జమ చేస్తారు.

**ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ:** డిసెంబరు 31

**దరఖాస్తుకు జతచేయాల్సిన పత్రాలు:**

పదోతరగతి/ ఇంటర్ సర్టిఫికెట్‌లు, మార్కుల పత్రాలు, ఆదాయ ధ్రువీకరణ పత్రం, సంబంధిత కోర్సులో అడ్మిషన్ పొందిన లెటర్, ట్యూషన్ ఫీజు రిసీట్, ఆధార్



లింక్‌తో ఉన్న బ్యాంక్ ఖాతా నంబర్, ఐఎఫ్ఎస్‌సీ కోడ్, కుల ధృవీకరణ పత్రం, ఆధార్ కార్డ్, అభ్యర్థి ఫొటో.


వెబ్‌సైట్: scholarships.gov.in

**ఎండీ, ఎంఎస్ కోర్సుల్లో 1700కు పైగా సీట్లు ఖాళీ**

పీజీ మెడికల్ సీట్ల భర్తీకి సంబంధించి అర్హత మార్కులను 'జీరో'కు తగ్గించినా దేశవ్యాప్తంగా ఎండీ, ఎంఎస్ కోర్సుల్లో 1700కుపైగా సీట్లు ఖాళీగా ఉన్నాయి. రెండు రౌండ్ల కౌన్సెలింగ్ పూర్తయినప్పటికీ, వేలాది సీట్లు ఖాళీగా ఉండిపోవటంతో కేంద్రం కటాఫ్ మార్కుల్ని జీరోకు తగ్గించింది. 'కటాఫ్‌ను జీరో చేశాక మూడో రౌండ్ కౌన్సెలింగ్ చేపట్టారు. ఆల్ ఇండియా కోటా కింద 500 సీట్లు, రాష్ట్రాల కోటా కింద మరో 1200 సీట్లు అందు బాటులో ఉండగా, ఇందులో ఒక్క విద్యార్థీ చేరడానికి ఆసక్తి చూపలేదు. ఇవన్నీ నాన్-క్లినికల్ బ్రాంచెస్ అవ్వటం వల్లే విద్యార్థులు ఆసక్తి చూపలేదని భావి స్తున్నారు'

**తెలంగాణ డీఎస్సీ కు 1,76,530 దరఖాస్తులు**

తెలంగాణ డీఎస్సీ కు మొత్తం 1,76,530 దరఖాస్తులొచ్చాయి. సెకండరీ గ్రేడ్ టీచర్ పోస్టులకు అత్యధికంగా 60,190 అప్లికేషన్లు వచ్చాయి. సెప్టెంబర్ 6న డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయగా, అదే నెల 20 నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. దరఖాస్తుల గడువు ఈనెల 21తో ముగియగా, అభ్యర్థుల వినతుల మేరకు మరో వారం పాటు పొడిగించారు. 28 అక్టోబరు వరకు మొత్తంగా 1,79,297 మంది ఫీజు చెల్లించగా, 1.76లక్షల అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. ఈ



పరీక్షలను జనవరి చివరి వారం లేదా ఫిబ్రవరి మొదటి వారంలో నిర్వహించే అవకాశాలున్నాయి.

**సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో ఉద్యోగాలు.**

దేశ వ్యాప్తంగా ఉన్న పలు శాఖల్లో వేర్వేరు స్ట్రీమ్స్‌లో ఉన్న ఖాళీలను భర్తీ చేయనున్నారు. హ్యూమన్ క్యాపిటల్ మేనేజ్‌మెంట్ డిపార్ట్‌మెంట్‌లో ఈ ఖాళీలు ఉన్నాయి. మొత్తం 192 ఖాళీలకు గాను ఆఫీసర్ (స్పెషలిస్ట్ కేటగిరీ) స్కేల్ I: ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ(15), రిస్క్ మేనేజర్(2), సెక్యూరిటీ ఆఫీసర్(15), లైబ్రేరియన్(1) చొప్పున పోస్టుల్ని భర్తీ చేస్తారు. స్కేల్-2లో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ(73), లా ఆఫీసర్(15), క్రెడిట్ ఆఫీసర్(50), ఫైనాన్సియల్ అనలిస్ట్(4), సీఏ -ఫైనాన్స్/అకౌంట్స్/జీఎస్టీ/ బ్యాలెన్స్ షీట్/ట్యాక్సేషన్ (3) స్కేల్ IIIలో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (6), ఫైనాన్సియల్ అనలిస్ట్ (5), స్కేల్ IVరిస్క్‌మేనేజర్ (1)బీ స్కేల్ Vలో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (1), రిస్క్ మేనేజర్ (1) చొప్పున ఉన్నాయి.

పైన తెలిపిన పోస్టులకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు సంబంధిత విభాగాల్లో పని అనుభవం ఉండాలి. పలు పోస్టులకు సంబంధించి ఇంజినీరింగ్/ డేటా అనలిటిక్స్‌లో డిగ్రీ/ఎంబీఏ/ ఎంబీఏ ఫైనాన్స్/ ఎంసీఏ/ ఎమ్మెస్సీ(ఐటీ) వంటి విద్యార్హత కలిగి ఉండాలి. పోస్టులకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థుల కనిష్ట వయసు 30 ఏళు కాగా, గరిష్ఠంగా 45 ఏళ్లుగా నిర్ణయించారు. స్కేల్ 1 ఉద్యోగాలకు ఎంపికైన వారికి నెలకు రూ.36,000 నుంచి రూ. 63,840 వరకు చెల్లిస్తారు.

ఇక స్కేల్ II పోస్టులకు ఎంపికైన వారికి నెలకు రూ. 48,170 నుంచి రూ. 69,810 వరకు చెల్లిస్తారు. ఇక స్కేల్ III ఉద్యోగాలకు ఎంపికైన వారికి నెలకు రూ. 63,940 నుంచి రూ. 78,230 వరకు చెల్లిస్తారు. స్కేల్




IV పోస్టులకు ఎంపికైన రూ. 76,010 నుంచి రూ. 89, 890గా నిర్ణయించారు. ఇక స్కేల్ V పోస్టులకు ఎంపికైన వారికి నెలకు రూ.89,89 నుంచి రూ.1,00,350 వరకు చెల్లిస్తారు.

ఆసక్తి, అర్హత ఉన్న అభ్యర్థులు ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులకు, మహిళా అభ్యర్థులు దరఖాస్తు ఫీజుగా రూ. 175 చెల్లించాల్సి ఉంటుంది. ఇతరులు రూ. 850 చెల్లించాలి. అభ్యర్థులను ఆన్‌లైన్ రాత పరీక్ష, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా ఎంపిక చేస్తారు. రాత పరీక్షను డిసెంబర్‌లో నిర్వహించనున్నారు.

**టీఎస్‌పీఎస్సీ తుది ఆన్సర్ కీ**

తెలంగాణ రాష్ట్రంలో డ్రగ్ ఇన్‌స్పెక్టర్ పోస్టుల భర్తీకి సంబంధించిన తుది ఆన్సర్ కీని టీఎస్‌పీఎస్సీ వెల్లడించింది. ఈ ఏడాది మే 19వ తేదీన ఆన్‌లైన్ విధానంలో ఈ పరీక్ష నిర్వహించారు. ప్రాథమిక కీ ని అదే నెల 27న విడుదల చేశారు. తుదికీ, అభ్యర్థుల సమాధాన పత్రాలను అక్టోబర్ 21 నుంచి అధికారిక వెబ్‌సైట్లో అందుబాటులో ఉంచుతారు.

**212 జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగాల భర్తీ**

వివిధ ప్రభుత్వశాఖల్లో ఖాళీగా ఉన్న 212 జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగాలను గ్రూపు 2 కింద భర్తీ చేసేందుకు అనుమతిస్తూ అక్టోబర్ 20న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. సాధారణ పరిపాలన శాఖ, వ్యవసాయ, పశు సంవర్ధక, ఉన్నత విద్య, హెూం, మున్సిపల్, ప్రణాళిక, ప్లానింగ్ వంటి శాఖల్లో ఈ పోస్టులను భర్తీ చేయనున్నారు. వీటిల్లో అత్యధికంగా ఏపీపీఎస్సీ కార్యాలయంలో 30 పోస్టులు, భూ పరిపాలన శాఖలో 31 పోస్టులు, పాఠశాల విద్యా శాఖకు చెందిన పరీక్షల విభాగంలో 20పోస్టులు చొప్పున ఉన్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొంది.

**ఏపీ పదోతరగతి పరీక్షల ఫీజు చెల్లింపు షెడ్యూల్**

ఆంధ్రప్రదశ్‌లోని 10వతరగతి విద్యార్థులు అక్టోబరు 28నుంచి నవంబర్ 10వరకు ఫీజు చెల్లించాలని ప్రభుత్వ పరీక్షల డైరెక్టర్ దేవానందరెడ్డి తెలిపారు. అభ్యర్థులు. పూర్తి వివరాలను https://www.bse.ap.gov.in వెబ్‌సైట్‌లో చెక్ చేసుకోవచ్చు.

**తెలంగాణలో ఇంటర్ పరీక్షల ఫీజు చెల్లింపు తేదీలు**

తెలంగాణలో ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల (మార్చి-2024) కు సంబంధించిన పరీక్ష ఫీజు షెడ్యూల్, ఇతర వివరాలను ఇంటర్మీడియట్ బోర్డు విడుదల చేసింది.

**పరీక్ష ఫీజు వివరాలు :** ఫస్టియర్ జనరల్ కోర్స్ అభ్యర్థులు రూ.510/-, ఫస్టియర్ ఒకేషనల్ కోర్స్ ప్రాక్టికల్స్‌తో అభ్యర్థులు రూ.730/-, సెకండియర్ జనరల్ కోర్స్ ఆర్ట్స్ అభ్యర్థులు రూ.510/-, సెకండియర్ జనరల్ కోర్స్ సైన్స్ అభ్యర్థులు రూ.730/-, సెకండియర్ ఒకేషనల్ కోర్స్ అభ్యర్థులు రూ.730/- విద్యార్థులు ఎలాంటి అపరాధ రుసుము లేకుండా అక్టోబర్ 26వ తేదీ నుంచి నవంబర్ 14 తేదీ వరకు పరీక్ష ఫీజు చెల్లించవచ్చు.

## ఆంధ్రప్రదేశ్‌లో 3,220 ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీ

ఆంధ్రప్రదేశ్‌లో నిరుద్యోగులు ఎప్పటి నుంచో ఎదురు చూస్తున్న ప్రొఫెసర్ పోస్టుల భర్తీకు సంబంధించిన నోటిఫికేషన్ వెలువడింది. వివిధ విశ్వ విద్యాలయాల్లో ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్, ఇతర నాన్ టీచింగ్ పోస్టులు మొత్తం 3,220 ఖాళీలను ఈ నోటిఫికేషన్ ద్వారా భర్తీ చేస్తారు. ఇందులో ప్రొఫెసర్ పోస్టులు 418, అసోసియేట్ ప్రొఫెసర్ పోస్టులు 801, అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులు 2001 ఉన్నాయి.

ఈ పోస్టుల భర్తీకై ఉన్నత విద్యామండలికి చెందిన జాయింట్ పోర్టల్ ద్వారా ఆన్‌లైన్ దరఖాస్తుల స్వీకరణ ప్రారంభమైంది. ఇప్పుడు అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులన్నింటికీ కలిపి ఒకే అప్లికేషన్, ఒకటే ఫీజు ఉంటుంది.

**ఫీజు వివరాలు..**

అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుకు ఓసీ, బీసీ, ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులు 2500, ఎస్టీ, ఎస్టీ, వికలాంగ అభ్యర్థులు 2 వేలు, ఎన్ఆర్ఐలు 4,200 రూపాయలు ఫీజు చెల్లించాల్సి ఉంటుంది. ఇక ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్ పోస్టులకు అన్ని కేటగరీ అభ్యర్థులకు 3 వేలు, ఎన్ఆర్ఐలకు 12,600 రూపాయలు ఫీజు చెల్లించాలి.

**ముఖ్య తేదీలు..**

* ఆన్‌లైన్ అప్లికేషన్లకు చివరి తేదీ నవంబర్ 20
* దరఖాస్తుల హార్డ్‌కాపీలు సంబంధిత యూనివర్సిటీలలో సమర్పించుటకు చివరి తేదీ నవంబర్ 27
* అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులకు నిర్వహించే స్క్రీనింగ్ టెస్ట్‌కు అర్హత పొందినవారి జాబితాను నవంబర్ 30న వెలువరించనున్నారు.
* అసిస్టెంట్ ప్రొఫెసర్ స్క్రీనింగ్ టెస్ట్‌కు ఎంపికైన అభ్యర్థుల వివరాలు డిసెంబర్ 8న ప్రకటిస్తారు.
* అసిస్టెంట్ ప్రొఫెసర్ స్క్రీనింగ్ టెస్ట్ తేదీలు తరువాత ప్రకటిస్తారు.
* కాంట్రాక్ట్ పద్ధతిలో ఇప్పటికే పనిచేస్తున్నవారికి ప్రాధాన్యత ఉంటుంది. గరిష్ఠంగా 10 మార్కులు వెయిటేజ్ ఇస్తారు.

## న్యాయమూర్తులకు ఘనస్వాగతం



గుంటూరు, మేజర్ న్యూస్ : సోమవారం సాయంత్రం గుంటూరుకు విచ్చేసిన రిటైర్డ్ సుప్రీంకోర్టు న్యాయమూర్తి , ఇంటర్ నేషనల్ ఆర్బిట్రేషన్ సెంటరు (హైదరాబాదు) జడ్జి జస్టిస్ లావు నాగేశ్వరరావు కి, ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి, గుంటూరు జిల్లా అడ్మినిస్ట్రేటివ్ జడ్జి జస్టిస్ జి నరేందర్ కి జిల్లా కోర్టు ప్రాంగణంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి వై.వి.యస్.బి. జి.పార్థసారధి, జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి పుష్పగుచ్చాలు అందించి సాదరంగా స్వాగతం పలికారు. గుంటూరు బార్ అసోసియేషన్ అధ్యక్షులు కెవికె సురేష్, బార్ కౌన్సిల్ మెంబరు బ్రహ్మారెడ్డి, గుంటూరు రెవెన్యూ డివిజన్ అధికారి పి శ్రీకర్ , న్యాయమూర్తులు పాల్గొన్నారు.

## ప్రజల కోసమే ప్రజా సంకల్పయాత్ర



గుంటూరు రూరల్, మేజర్ న్యూస్: రాష్ట్రంలోని ప్రజల సంక్షేమం కోసమే సీఎం జగన్మోహన్ రెడ్డి ప్రతిపక్షంలో ఉన్న సమయంలో ప్రజా సంకల్ప యాత్ర చేపట్టారని విశ్రాంత ఐఆర్ఎస్ అధికారి, విశాఖపట్నం పోర్ట్ ట్రస్ట్ డైరెక్టర్ మేకతోటి దయాసాగర్ అన్నారు. ప్రజాసంకల్పయాత్ర ఆరు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా గుంటూరు నగరం లోని ఎమ్మెల్యే మేకతోటి సుచరిత క్యాంపు కార్యాలయంలో సోమవారం విజయోత్సవ వేడుకలను నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్న సమయంలో 2017 లో ప్రతిపక్ష నేతగా ఉన్న జగన్మోహన్ రెడ్డికి అసెంబ్లీలో మాట్లాడే అవకాశం కూడా ఇవ్వలేదని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. మేనిఫెస్టోలో ఉన్న హామీలను నూరు శాతం అమలు చేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్ అని కొనియాడారు. సుమారు రూ.20 వేల కోట్లతో ఏపీలో పోర్టుల అభివృద్ధికి శ్రీకారం చుట్టారని దయాసాగర్ వివరించారు. అనంతరం కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు తుమ్మల సుబ్బారావు, మిర్చి యార్డ్ డైరెక్టర్ ఇంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యాంధ్ర దిశగా ఆంధ్రప్రదేశ్



గుంటూరు, మేజర్ న్యూస్ : పేదల ఆరోగ్యానికి భరోసాగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర వ్యాప్తంగా ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపును సోమవారం గుంటూరు నగరంలోని ఏటి. అగ్రహారంలోని జీరో లైన్ మాన్యం వద్ద చుట్టుగుంట పోలేరమ్మ తల్లి దేవస్థానం నందు నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయగా,సదరు కార్యక్రమంలో పాల్గొని,క్యాంపు నందు ఏర్పాటు చేసిన స్టాల్స్ ను పరిశీలించి, అందిస్తున్న వైద్య సేవల వివరాలను వైద్యులను అడిగి తెలుసుకొని,తదుపరి రోగులకు కిట్లను పంపిణీ చేస్తున్న గుంటూరు నగర మేయర్ కావటి శివ నాగ మనోహర్ నాయుడు , గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే మద్దాళి గిరిధర్‌రావు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు వివిధ డివిజన్ల కార్పొరేటర్లు అందుగుల సంతోష్,అడకా పద్మావతి,గేదెల నాగరంగమణి రమేష్,డాక్టర్లు,పారా మెడికల్ సిబ్బంది, ఆశ వర్కర్లు,అంగన్వాడి కార్యకర్తలు, సచివాలయాల కార్యదర్శులు, వాలంటీర్లు,నగర పాలక సంస్థ వివిధ విభాగాల అధికారులు సిబ్బంది, ప్రజలు వైకాపా ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ రైతు గర్జన ర్యాలీని జయప్రదం చేయాలి : కరాలపాటి జానీ

దాచేపల్లి మేజర్ న్యూస్: రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ పిలుపు మేరకు రాష్ట్ర పిసిసి అధ్యక్షులు గిడుగు రుద్రరాజు ఆధ్వర్యంలో చేపట్టిన రైతు గర్జన ర్యాలీని జయప్రదం చేయాలని కాంగ్రెస్ కమిటీ మైనారిటీ డిపార్ట్మెంట్ కార్యదర్శి కరా లపాటి జానీ కోరారు. కర్నూలు జిల్లాలోని అంబేద్కర్ రాజ్ విహార్ నుండి కలెక్టర్ గారి కార్యాలయం వరకు కాంగ్రెస్ పార్టీ రైతుల పక్షాన నిర్వహించ నున్నట్లు తెలిపారు. ఈ రైతు గర్జన భారీ ర్యాలీకి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు రైతులు రైతు కూలీలు కౌలు రైతులు ప్రజలు అందరూ పాల్గొని రైతు గర్జన భారీ ర్యాలీని జయప్రదం చేయాలని కోరారు. రాష్ట్రంలో వర్షాలు లేక రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఈ విషయమై ప్రభుత్వం ముందు చూపు లేక రైతులకు సాగునీరు అందించక పోయిందన్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా రైతులు పండించిన పంటలు మొత్తం ఎండిపోయే పరిస్థితి వచ్చిందన్నారు. పంటలు పత్తి మిర్చి మినుము కంది వరి పంటలు మొత్తం నీరు లేక పూర్తిగా వెండి పోయే పరిస్థితి కి వచ్చి రైతులు పూర్తిగా ఆర్థికంగా నష్టపోయే పరిస్థితి వచ్చిన కారణంగా రైతులు పండించిన పంటలకు నష్టపరిహారం ఇవ్వాలన్నారు.




రాష్ట్రవ్యాప్తంగా 400 మండలాల్లో కరువు కాటకాలతో పంటలు ఎండిపోయి పశువులకు మేత లేక ఇబ్బంది పడుతున్నారు అన్నారు. పను లు లేక వలస పోతుంటే రాష్ట్ర ప్రభుత్వం కరువు 103 మండలాల్లో మాత్రమే కరువు ఉందని ప్రకటించటం అత్యంత దారుణమన్నారు. కరువు మండలాల ప్రకటన ఖండిస్తూ సుమారు 400 మండలాలని కరువు మండలాలుగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఎండిపోయిన పంటలను నష్టప రిహారం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఇప్పటివరకు చనిపోయిన రైతు కుటుంబాలకు 25 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలన్నారు. రైతు కుటుంబాలను అన్ని విధాల ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తాడేపల్లి ప్యాలెస్ వదిలి పొలం బాట పట్టి ప్రజాక్షేత్రంలో పర్యటించాలన్నారు.తన మంత్రివర్గాన్ని కూడా పొలం బాట పట్టించి రైతులకు భరోసా కల్పిస్తూ రైతులకు ధైర్యాన్ని కలిగిస్తూ ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవా అన్నారు. ఎకరానికి లక్ష రూపాయలు నష్టపరిహారాన్ని రైతులకు వెంటనే అందించాలని డిమాండ్ చేశారు. రైతుల పక్షాన ప్రజల పక్షాన నిర్వహించే రైతు గర్జన భారీ ర్యాలీకి ముఖ్యఅతిథిగా అఖిల భారత కాంగ్రెస్ కమిటీ వర్కింగ్ కమిటీ సభ్యులు మాజీ మంత్రివర్యులు ఎన్ రఘువీరారెడ్డి రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ మీడియా అధ్యక్షులు మాజీ పార్లమెంట్ సభ్యులు ఎం తులసిరెడ్డి రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ వర్కింగ్ కమిటీ అధ్యక్షులు మాజీ శాసనసభ్యులు శ్రీ షేక్ మస్తాన్వలి కర్నూలు జిల్లా అధ్యక్షులు నగర అధ్యక్షులు రాయలసీమ ప్రాంత కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొనే రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీ గిడుగు రుద్రరాజు గారి నాయకత్వంలో జరిగే రైతు గర్జన భారీ ర్యాలీని జయప్రదం చేయాలని కోరుకుంటున్నాను

# ప్రతి ఒక్క ఓటర్‌లో చైతన్యం తెస్తాం - మొహమ్మద్ నసీర్

గుంటూరు, మేజర్ న్యూస్: గుంటూరు తూర్పు నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టిడిపి ముఖ్య నాయకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఓటర్ వెరిఫికేషన్, బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం పై సమీక్ష సమావేశం నిర్వహించిన గుంటూరు తూర్పు నియోజకవర్గం ఇంచార్జ్ మహమ్మద్ నసీర్ గారు. ఈ సందర్భంగా నసీర్ గారు మాట్లాడుతూ రాష్ట్రానికి చంద్రబాబు నాయుడు గారి పాలన ఎంతో అవసరం ఉందని రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గెలుపే లక్ష్యంగా ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని టిడిపి నాయకులు కార్యకర్తలు ప్రజల్లోనే ఉండేవిధంగా కార్యచరణ చేపట్టబోతున్నామని అన్ని వార్డుల్లో ప్రతిరోజు వార్డు స్థాయి నాయకులతో పాటు ముఖ్య నాయకులు



కూడా ఓటర్ వెరిఫికేషన్ కార్యక్రమంలో పాల్గొనబోతున్నారని ప్రతి ఇంటిని ప్రతి ఒక్క ఓటర్ ని కలిసి ఓటర్ల సవరణలలో సమస్యలు ఉంటే వాటి పరిష్కారానికి కృషి చేస్తామని అలాగే చంద్రబాబు నాయుడు గారిని అక్రమంగా అరెస్ట్ చేసిన విధానాన్ని ప్రతి ఒక్కరికి తెలియజేస్తూ రాష్ట్ర అభి వృద్ధి కోసం ప్రతి ఒక్క ఓటరు ఈసారి చంద్రబాబు నాయుడు గారిని ముఖ్యమంత్రిగా చేసుకోవడానికి తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఈ సైకో పాలనను పోవాలంటే తమ ఓటుతో బుద్ధి చెప్పాలని తెలియజేశారు ఈ కార్య క్రమంలో మహంకాళి నరసింహారా వు, రబ్బాని,యాల్లవుల అశోక్, p రమేష్, వేల్పూరి నాగ కిరణ్, కొనకల్ల సత్యం, ఆంజనేయ ప్రసాద్,జమీర్, అన్వర్, గోళ్ళ ప్రభాకర్, హఫీజ్, అన్వార్, బత్తిన శంకర్, ఫిరోజ్, రఫీ, మల్లెంపూడి శ్రీనివాస్, దుర్గా ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# దీపావళి టపాసుల అమ్మకాలకు అనుమతులు తప్పనిసరి : డిఎస్పీ జనార్ధనరావు



తెనాలి(క్రైమ్), మేజర్ న్యూస్ : అనుమతులు లేకుండా దీపావళికి టపాసులు అమ్మకాలు జరిపితే కఠిన చర్యలుంటాయని డిఎస్పీ జనార్ధనరావు పేర్కొన్నారు. రూరల్ మండలం కొలకలూరు గ్రామ శివారు నందు గల లైసెన్స్ దీపావళి టపాసుల దుకాణంలో రానున్న దీపావళి పండుగ దృష్ట్యా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యల్లో భాగంగా డిఎస్పీ జనార్ధనరావు, ఎమ్మార్వో రవిబాబు,రూరల్ సిఐ సోమవారం తనిఖీలు చేశారు.ఈ తనిఖీల్లో భాగంగా వారు మండల నుండి రక్షించే వాటర్ సెండ్,ఫైర్ ఎస్టిమేషన్ లను అదేవిధంగా ఎంట్రీ, ఎగ్జిట్ డోర్లను కలిగి ఉండేలా దుకాణాదారులకు తగు సూచనలు తెలియజేశారు.ఈ సందర్భంగా డిఎస్పీ జనార్ధనరావు మాట్లాడుతూ చట్టవిరుద్ధంగా ఎలాంటి అనుమతులు లేకుండా దీపావళి టపాసులు అమ్మకాలు జరిపితే కఠిన చర్యలుంటాయన్నారు. ఆయన వెంట ఎస్ఐ చిరుమామిళ్ల వెంకటేశ్వర్లు ఉన్నారు.

# వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం పై సమీక్ష

గుంటూరు, మేజర్ న్యూస్ : జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులలో తదుపరి వైద్యసేవల కోసం గుర్తించిన పేషంట్లకు ప్రభుత్వ, ఆరోగ్యశ్రీ నెట్ వర్క్ ఆసుపత్రులలో పూర్తి స్థాయిలో వైద్య చికిత్సలు అందించే వరకు వైద్యారోగ్య శాఖ అధికారులు అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి తెలిపారు సోమవారం తాడేపల్లిలోని ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం నుంచి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులు నిర్వహణపై , నవంబరు 9 నుంచి ప్రారంభించనున్న వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వార సమీక్ష నిర్వహించి సూచనలు అందించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టరేట్ వీసీ సమావేశ మందిరం నుంచి జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి , జిల్లా వైద్యాశాఖ అధికారి డా. శ్రావణ బాబు, డీఐపీఎం డా. చుక్కా రత్నమన్మోహన్, డీసీహెచ్ఎస్ డా. సుబ్రహ్మణ్య రాజు, జీజీహెచ్ సూపరింటెండెంట్ డా. కిరణ్, డా. వైఎస్సార్ ఆరోగ్యశ్రీ జిల్లా కో ఆర్డినేటర్ డా. జయ రామకృష్ణ , నగరపాలక సంస్థ ఇన్ చార్జ్ కమిషనర్ పి బాస్కర్ పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి వైద్యారోగ్యశాఖ అధికారులతో మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులలో తదుపరి వైద్యసేవల నిమిత్తం ఆసుపత్రులకు రిఫర్ చేసిన



వారికి మెరుగైన వైద్యసేవలు అందించి వ్యాధులు పూర్తి స్థాయిలో నయం అయ్యేవరకు వైద్యారోగ్య శాఖ అధికారులు సంబంధిత ఆసుపత్రుల వైద్యులను సమన్వయం చేసుకుంటూ నిరంతరం పర్యవేక్షించాలన్నారు.